


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 5 జులై 2025 పేజీలు 8


## స్కిల్ విశ్వవిద్యాలయానికి అనుసంధానం చేస్తాం

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ టాస్క్ సెంటర్‌ను హైదరాబాద్‌లోని స్కిల్ విశ్వవిద్యాలయానికి అనుసంధానం చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ ఆవరణలోని మున్సిపల్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ శిక్షణా కేంద్రాన్ని (టాస్క్) ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్దపల్లి తర్వాత రెండవది మన మహబూబ్ నగర్ టాస్క్ సెంటర్ అని, ఆయన గుర్తు చేశారు. మహబూబ్‌నగర్‌లోని టాస్క్ సెంటర్‌లో అన్ని రకాల కోర్సులకు అడ్వాన్స్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని, ఇంటర్మీడియట్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విద్యార్థులు ఎవరైనా టాస్క్ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందవచ్చు అని ఆయన చెప్పారు. టాస్క్ శిక్షణా కేంద్రంలో మొదటి బ్యాచ్ లో 50 మంది విద్యార్థులకు అవకాశం కల్పించారని ఆయన చెప్పారు. మెట్టు గడ్డ ప్రాంతంలోని వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కు కేటాయించిన స్థానంలో టాస్క్ సెంటర్ కోసం శాశ్వత భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన చెప్పారు. వచ్చే సంవత్సరం లోగా టాస్క్ నూతన భవనం అందుబాటులోకి వస్తుందన్నారు. మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్ మరియు స్కిల్ డెవలప్మెంట్ హబ్‌గా మార్చడానికి



నాతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. మార్పు ఈ పదహారు నెలల్లో స్పష్టంగా కనిపిస్తుంది అని ఆయన చెప్పారు. మన మహబూబ్ నగర్ విద్యార్థుల కోసం టాస్క్ శిక్షణా సెంటర్‌లో అనేక కొత్త కోర్సులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని ఆయన తెలిపారు. టాస్క్‌సెంటర్‌లో శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి అవకాశాలు లభిస్తాయని ఆయన చెప్పారు. అంతకు ముందు పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కృషి చేసే ఎమ్మెల్యే మహబూబ్‌నగర్‌కు దొరకడం వల్లనే మహబూబ్ నగర్ కు అనేక విద్యాసంస్థలు వస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న కృషి ఫలితంగానే పాలమూరు యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాల వచ్చాయని అలాగే ఐఐఐటి కళాశాలను మహబూబ్ నగర్ కు తెచ్చారని ఆయన గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ఎన్నో ప్రముఖ విద్యాసంస్థలను మహబూబ్ నగర్ కు తెచ్చేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. రెండు మూడు సంవత్సరాల్లో మన మహబూబ్‌నగర్ ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చెందుతుందనుటలో ఎలాంటి సందేహం లేదన్నారు. టాస్క్ సిఇవో శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషి ఫలితం గానే మహబూబ్‌నగర్‌కు టాస్క్ సెంటర్ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. వారి ఆశయం నెరవేర్చడానికి మేము నిరంతరం శ్రమిస్తామని ఆయన చెప్పారు. మిగతా 2లో

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉన్నత విద్యను అభ్యసించాలి

### - గణిత ఉపాధ్యాయునిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తాము చదివిన పాఠశాల, కళాశాలతో పాటు తమ భవిష్యత్తు కోసం సహకరిస్తున్న ప్రభుత్వానికి కూడా మంచి పేరు తేవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నాగవరంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల జూనియర్, డిగ్రీ కళాశాలలను, మరికుంటలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను, అదేవిధంగా సాయి నగర్లోని బాలుర మైనారిటీ సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల, వల్లబ్ నగర్‌లోని మైనారిటీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా గురుకులాల్లోని వసతి గృహాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను ఆరా తీశారు. విద్యార్థులకు అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని, అట్టి విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని ప్రిన్సిపాల్ కి సూచించారు. గురుకులాల్లోని డార్మెటరీలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల వసతి, వారు పడుకోవడానికి కావలసిన పడకలు, మరుగుదొడ్ల సౌకర్యాలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారు ఇంకా ఎన్ని పడకలు అవసరమని వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు ఫలితాలు ఎలా వస్తున్నాయి అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రయోగాత్మక విధానంతో మెరుగైన ఫలితాలు నాగవరంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో మిగతా 2లో

## జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి

### - 14 క్రస్ట్ గేట్ల ద్వారా 95,566 క్యూసెక్కుల నీటిని శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల

### - ఎగువ నుంచి ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో ఒక లక్ష 15 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద ప్రవాహం కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టిఎంసిలు కాగా ప్రస్తుత ఈ మట్టం 7,991 టిఎంసిల నీటి నిల్వ ఉన్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఎగువ నుంచి ఇన్ఫ్లో 1,15,000 క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తుండటంతో స్పిల్ వే 14 గేట్ల ద్వారా 95,566 క్యూసెక్కుల నీటిని దిగువ శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 29,496 క్యూసెక్కుల నీటిని బీమా లిఫ్టు 1 ద్వారా 650 క్యూసెక్కుల నీటిని బీమా లిఫ్టు 2 ద్వారా 750 క్యూసెక్కుల నీటిని కోయిల్ సాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కుల నీటిని ఎడమ కాలువ ద్వారా 550 క్యూసెక్కుల నీటిని కుడి కాలువ ద్వారా 290 క్యూసెక్కుల నీటిని ఆర్డీఎస్ లింకు కెనాల్ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని సమాంతర కాలువ ద్వారా 750 క్యూసెక్కుల నీటిని రూపంలో 44 క్యూసెక్కుల నీటిని మొత్తం 1,27,659 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## ప్రతిష్టాత్మకంగా చెంచు గిరిజన విద్యార్థులకు విద్య అభివృద్ధి కార్యక్రమాలు

### - గిరిజన చెంచు ఇండ్ల, ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక వసతులపై సమీక్ష

### - విద్యా ప్రమాణాల మెరుగుదలపై కలెక్టర్ దృష్టి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** చెంచు గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాన్ని పారదర్శకంగా చేపట్టాలని గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్య, వసతులకోసం ప్రత్యేక చర్యలు, చేపట్టాలని విద్యార్థుల సంఖ్య పెంపు, విద్యా ప్రమాణాల మెరుగుదలపై దృష్టి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఆశ్రమ పాఠశాలలు, గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని, చెంచుపెంటల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో చెంచుల ఇండ్ల నిర్మాణాలు, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల విద్యా సదుపాయాలపై ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోహిత్ గోపిడితో కలిసి ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్, వార్డెన్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. జిల్లాలోని ఎనిమిది మండలాల పరిధిలో ఉన్న చెంచు గ్రామాల చెంచు ప్రజలకు శాశ్వత గృహాల మంజూరు నిర్మాణానికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చెంచు పెంటల్లో ఇదివరకే గుర్తించిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల నిర్మాణాల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చెంచులు ఎవరు కూడా శాశ్వత గృహాలు లేకుండా ఉండరాదని, రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంగా ఇండ్ల నిర్మాణ ప్రక్రియలను చేపట్టిందని, అదే స్ఫూర్తితో జిల్లాలో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం తదితర సమస్యలను గుర్తించడానికి ఒక్కొక్క వసతి గృహానికీ ఒక ప్రత్యేక అధికారి నియమించామన్నారు. ఆశ్రమ, గిరిజన వసతి గృహాలను తప్పనిసరిగా ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ ఆదేశించారు. చెంచు గిరిజన విద్యార్థులకు మెరుగైన వసతులతో పాటు నాణ్యమైన విద్యను మిగతా 2లో

## స్కిల్ విశ్వవిద్యాలయానికి అనుసంధానం చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్, డిఐఇఓ కౌసర్ జహాన్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి, ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## మాకాలనీలో మౌలిక వసతులు కల్పించండి - కమిషనర్‌కు కాలనీ వాసుల వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణంలోని మెట్రో ఫంక్షన్ హాల్ వెనుక గల అశోక్ నగర్ (గణేష్ నగర్)లో కనీస వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులుపడు తున్నారు.కాలనీ ఏర్పడి దాదాపు 8 ఏళ్లు గడుస్తున్నా అధికారులు ఇంతవరకు కనీస వసతులు అయినరోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యం లేక అవస్థ లు పడుతున్నారు. అలాగే బిసి కాలనీ నుంచి వచ్చే నాలా మురికి నీరు,వర ద నీరు డ్రై నేజీ వ్యవస్థ లేక పోవడంతో ఇళ్ల మధ్యలో నీరు నిలుస్తూఇబ్బందులు పడుతున్నారు దీంతో డి మల్లేష్,పళ్ల వెంకట్ రాములు ఆధ్వర్యంలో కాలనీ వాసులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కమిషనర్ స్పందిస్తూ వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సమ్మేళనం పోస్టర్ ను స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆవరణలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్‌పి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, ఫయాజ్, సుధాకర్ రెడ్డి, గోవింద్ యాదవ్, ఉమ్మడి పురుషోత్తం, రాజు, రాషెద్ ఖాన్, తిరుమల వెంకటేష్, జాజి మొగ్గ నర్సింహులు, లీడర్ రఘు, పీర్ మహ్మద్ సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ధరూర్ పాఠశాలలో యూనిఫామ్స్ పంపిణీ చేసిన డిసిఇబి సెక్రెటరీ ప్రతాపరెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** ప్రాథమిక పాఠశాల ధరూర్ మరియు ఉర్దూ మీడియం కుర్వ వీధి పాఠశాలను మానిటరింగ్‌లో భాగంగా డిసిఇబి సెక్రటరీ సందర్శించడం జరిగింది. అలాగే ధరూర్ కేజీబీవీ పాఠశాలలను కూడా సందర్శించడం జరిగింది. సందర్భనలో భాగంగా ముఖ్యంగా బేస్ లైన్ టెస్ట్ నిర్వహించారా లేదా అని పరిశీలించడం జరిగింది. ఫలితాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, అలాగే ఎఫ్ఎల్ఎన్ తర గతుల నిర్వహణ గురించి తెలుసుకోవడం జరిగింది. మరియు మధ్యాహ్న భోజనం నిర్వహణ మంచిగా ఉన్నదా లేదా అని తెలుసుకోవడం జరిగింది. ధరూర్ కేజీబీవీ పాఠశాలలో డిసీఈబి సెక్రటరీ ప్రతాపరెడ్డి విద్యార్థినిలకు యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగింది.సిఆర్పి నరసింహులు కూడా ఉన్నారు.

## కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి చంద్రమోహన్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ శుక్రవారం కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీచేయడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ అందరూ సమయపాలన పాటించి విధులకు యూనిఫామ్ తో హాజరు కావాలనీ చుచించారు అదేవిధంగా అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్దేశించిన లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదేశించడం జరిగింది అదే విధంగా కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మారుస్తామన్నారు కార్యక్రమంలో డాక్టర్ ప్రతిభా భారతి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## రైజింగ్ హాండ్స్ సొసైటీ టీమ్ ఆధ్వర్యంలో మరుగుదొడ్లు, డైనింగ్ టేబుల్ ఏర్పాటు




**పెద్దమందడి మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండల కేంద్రంలో రైజింగ్ హాండ్స్ సొసైటీ టీమ్ వారి ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు హైదరాబాద్ మాస్టర్ మైండ్ డెక్కన్ 20' స్వచ్ఛంద సేవ సంస్థ వారి సహకారంతో పాఠశాల పిల్లలకు మరుగుదొడ్లు నిర్మించడం మరియు డైనింగ్ టేబుల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు హైదరాబాద్ నుండి వచ్చిన మాస్టర్ మైండ్ డెక్కన్ 20' వారు మరుగుదొడ్లను మరియు డైనింగ్ టేబుల్ ను ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైజింగ్ హాండ్స్ సొసైటీ టీమ్ సభ్యులు మాట్లాడుతూ మాస్టర్ మైండ్ సేవ సంస్థ వారు మా పాఠశాల అభివృద్ధికై, మా విద్యార్థుల భవిష్యత్తుకై ఎంతో కృషి చేస్తున్నారు వారు అందిస్తున్న ఈ సహకారం ఎప్పటికీ మర్చిపోలేనిది. వారు ఇప్పటికీ పాఠశాల అధునాతన సాంకేతిక మార్పుకోసం దాదాపు 2,70,000/- ఖర్చు చేశారు. వారికి మా రైజింగ్ హాండ్స్ సొసైటీ టీమ్ తరపున మా విద్యార్థుల తరుపున మా కాలనీ ప్రజలందరి తరుపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్ డెక్కన్ 20 సేవ సంస్థ వారు. రైజింగ్ హాండ్స్ సొసైటీ టీమ్ సభ్యులు మరియు శ్రీ బత్తుల చెన్న కేశవులు సార్, స్కూల్ హెడ్ మాస్టర్ గోవర్ధన్ సార్ టీచర్లు మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతిష్టాత్మకంగా చెంచు గిరిజన విద్యార్థులకు విద్య అభివృద్ధి కార్యక్రమాలు

(మొదటిపేజీ తరువాయి)

అందించేందుకు ప్రిన్సిపల్‌లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆశ్రమపాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, అప్పాపూర్ చెంచు పెంట లోని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, పాఠశాలలో 30 మంది విద్యార్థుల నుండి 110 మంది విద్యార్థుల నమోదుకు కృషి చేశారని, అన్ని ఆశ్రమ గిరిజన వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. నాగర్ కర్నూలు జిల్లాలోని 15 గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 2893 మంది విద్యార్థులు,9 గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో 1835 మంది విద్యార్థులు, 9 కళాశాల గిరిజన వసతి గృహాల్లో 600 విద్యార్థులు చదువుతున్నారని, విద్యార్థులకు అందరికీ పాఠ్యపుస్తకాలు, నాలుగు జతల ఏకరూప దుస్తులు, నోటు పుస్తకాలు, దుప్పట్లు, టవల్స్ ట్రంకు బాక్సులు, షూలు, తదితర పరికరాలను పంపిణీ చేశారా లేదా అని పాఠశాల వారీగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తను ఆకస్మిక తనిఖీలు చేపడతానని, తనిఖీ సందర్భంలో విద్యార్థుల నమోదులో వ్యత్యాసాలు ఉంటే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉన్నత విద్యను అభ్యసించాలి

(మొదటిపేజీ తరువాయి)

బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తాము చదివిన పాఠశాల, కళాశాలతో పాటు తమ భవిష్యత్తు కోసం సహకరిస్తున్న ప్రభుత్వానికి కూడా మంచి పేరు తేవాలని అన్నారు. ప్రయోగాత్మక విధానంతో పాఠ్యాంశా లను అర్థం చేసుకోవడం ద్వారా సులువుగా నేర్చుకోవడమే కాకుండా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలకు చెందిన విద్యార్థులు కళాశాలలోనే మిల్కీ వైట్ మష్రూమ్ పండించడాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. ఇటువంటి ప్రయోగాత్మక విధానాలను ఇంకా ముందుకు తీసుకువెళ్లాలని ప్రోత్సహించారు. ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్ నాగవరంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాల( పెద్దమందడి) లో కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు గణిత పాఠ్యాంశాలను బోధించారు. గణితంలో మెలకువలను తెలుసుకొని పాఠ్యాంశాలను నేర్చుకోవడం ద్వారా సులువుగా గణిత సమస్యలను సాధించ వచ్చని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గణిత శాస్త్రానికి సంబంధించి పలు ప్రశ్నలను అడిగి విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు నోటు పుస్తకాలను బహుమతిగా అందజేశారు. డిఆర్డిఓ ఉమాదేవి, మైనారిటీ శాఖ అధికారి అఫ్జాలుద్దీన్, ఆయా గురుకులాల ప్రిన్సిపాల్ లు సరస్వతి, విజయలక్ష్మి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మూతబడిన పాఠశాల త్వరలో పున: ప్రారంభం



**మల్దకల్ మేజర్ న్యూస్:** మూతబడిన పాఠశాల బడిబాట కార్యక్రమంతో తిరిగి సోమవారం పాఠశాల ప్రారంభం అవుతుందని ఎంఈఓ సురేష్ తెలిపారు. పాఠశాలకు విద్యార్థులు రాకపోవడంతో గత 2023 సంవత్సరంలో ఆ పాఠశాల మూతబడింది. రాష్ట్ర ప్రభుత్వం మూతబడిన పాఠశాలలను మళ్లీ తెరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆదేశించడంతో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంతో తిరిగి శుక్రవారం పాఠశాల ప్రారంభం కావడంతో గ్రామస్తులకు ఆనందం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని ఎద్దుల గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోరతతో గత 2023 సంవత్సరంలో మూతపడింది. అప్పటి ఉపాధ్యాయులు ప్రారంభించాలని ప్రయత్నించినప్పటికీ తల్లిదండ్రులు ముందుకు రాకపోవడంతో ప్రారంభా నికి నోచుకోలేదు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలపుతో బడిబాట కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేష్ ఇంటింటికి తల్లిదండ్రులను చైతన్య పరిచి విద్యార్థులను రప్పించారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఎంఈఓ సురేష్ పాఠశాలను ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పాట పుస్తకాలు, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు కల్పిస్తుందని, అంతేకాకుండా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన చేనున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి పరమన్న, కంప్యూటర్ ఆపరేటర్ విజయ్ గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీడ్ పత్తిపై రైతులకు అవగాహన సింగిల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో శనివారం సీడ్ పత్తి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సీడ్ పత్తిపై వస్తున్న పుకార్లను ఎవరు నమ్మవద్దని రైతులకు ఇచ్చిన కంపెనీలలో క్రిస్టల్ ర్యాలీస్, మైకో, నూజివీడు, శ్రీరామ, కావేరి, నార్త్ సిడి కంపెనీ వెరైటీలు రైతులకు ఇచ్చామని ,ఇచ్చిన కంపెనీలలో రైతులకు సీడ్ పత్తి పీకి వేయమని ఏ రైతుకు మేము చెప్పలేదన్నారు.ఒక ఎకరాకు రెండు క్వింటాలు తీసుకుంటామని ,ఎక్కడా చెప్పలేదనీ,విత్తనాలు ఫెయిల్ అయిన రైతులతో 80 నుండి 89% జి ఓ టి వచ్చిన ఫెయిల్ అయితే అట్టి రైతులు రీ జిఓటి పెట్టి మళ్లీ ఒకసారి కంపెనీ ద్వారా మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. రైతులకు తమ దగ్గర దాదాపు 25 సంవత్సరాలు పైగానే వందలాది మంది రైతులు సీడ్ పత్తి పండిస్తున్నారు. ఏ ఒకసారి కూడా ఎలాంటి నష్టము చేయలేదన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్ల పై సన్నాహాక సమావేశం - కలెక్టర్

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్ల పై శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీసీ హాల్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన సన్నాహాక సమావేశం జరిగింది. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచి ఎన్నికలు ఎప్పుడూ వచ్చినా ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో శైలేష్ కుమార్ జిల్లాలో మొత్తం 13 జెడ్పీటీసీ లు, 136 ఎంపీటీసీ స్థానాల ఎన్నికల నిర్వహణ కు దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సిబ్బంది, సమస్యాత్మక కేంద్రాలు గుర్తించడం జరిగిందని తెలిపారు. గతంలో 140 ఎంపీటీసీ స్థానాలు ఉండగా మద్దూరు మున్సిపాలిటీ కావడంతో ఆ స్థానాలు 136 కు తగ్గాయని చెప్పారు. అలాగే గత సర్పంచి ఎన్నికలలో జిల్లాలో మొత్తం 280 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రస్తుతం మద్దూరు మున్సిపాలిటీ గా ఏర్పడంతో వాటి సంఖ్య 136 కు తగ్గిందని డీపీవో సుధాకర్ రెడ్డి తెలిపారు. సమావేశంలో ఎన్నికల ట్రైనర్ పవర్ పాయింట్ ప్రజెంటెన్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలు, నామినేషన్ల ప్రక్రియ, పరిశీలన, ఉపసంహరణ తదితర అంశాల గురించి క్లుప్తంగా వివరించారు. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా.. ఎన్నికల నిర్వహణ కు అన్ని ఏర్పాట్లను ఇప్పటి నుంచే సిద్ధం చేసుకుని ఉండాలని సూచించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని శ్రీ దత్త బృందావన్ కళాశాల లో ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్, డీఆర్డీఓ మొగులప్ప, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయని కాంగ్రెస్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని స్థానిక ఎన్నికల్లో మరొకసారి మోసపోదని మండల టిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు శుక్రవారం మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సందర్శించారు రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ చెప్పే అద్భుత మాటలు హామీలను వినవద్దని వివరించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు నాయకులు తిరుపతయాదవ్ ఎండి మతిన్ ఎద్దుల గోపాల్ శేఖర్ యాదవ్ గాజుల శ్రీనివాసులు హర్య నాయక్ బిళ్ళ కంతి రాజు శ్రావణ్ కుమార్ ఆర్ వెంకటయ్య మన్యం నాయక్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధానకార్యదర్శి రమేష్ ఎన్నిక




**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం నెల్విడి గ్రామానికి చెందిన తూము రమేష్‌ను దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధానకార్యదర్శిగా నియమకమైనందున ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి రమేష్ ను శాలువాతో సన్మానించి ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీకి కార్యకర్తలకు వారధిగా ఉండాలని కోరుతూ యువతను ప్రోత్సాహించాలని తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలొ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు యస్ లక్ష్మీకాంత్ రెడ్డి, మాజి యం.పి పి మహదేవన్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరక్టర్ విజయ్,మజీ సర్పంచ్ కొండన్న యాదవ్ , శ్రీధర్ రెడ్డి, మజీ ఉపసర్పంచ్ శ్రీను , మారుతయ్య ,నెల్విడి గ్రామ పార్టీ అధ్యక్షులు బేరి కొండన్న, సురేందర్ బాబు, వెంకటేష్, కురుమన్న, ఆంజనేయులు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీసీ నిరుద్యోగ యువతకు వివిధ నైపుణ్యాలపై ఉచిత శిక్షణ

### - జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఖాజా నాజిమ్ అలీ అప్సర్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు వివిధ నైపుణ్యాలపై హైదరాబాద్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, రెజ్యూమ్ బిల్డింగ్, కమ్యూనికేషన్ ఫౌండేషన్, మాక్ ఇంటర్వ్యూలు, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ బిల్డింగ్, మెంటల్ వెల్ బీయింగ్ ట్రైనింగ్‌పై శిక్షణా తరగతులు హైదరాబాద్ లో ఉచిత ఇస్తామని ఆయన వెల్లడించారు. ఈ శిక్షణా తరగతులు నాలుగు రోజులు ఉంటుందని, అలాగే శిక్షణ సమయంలో అభ్యర్థులకు ట్రావెలింగ్, భోజన వసతి సదుపాయము కల్పిస్తామని తెలిపారు. శిక్షణకు డిగ్రీ ఉత్తీర్ణత సాధించి 21 నుంచి 30 ఏండ్ల లోపు ఉండాలని అన్నారు. ఎంబీసీ కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని చెప్పారు. ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి ఏడాదికి రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2 లక్షలకు మించరాదని తెలిపారు. అభ్యర్థులు జులై 3వ తేదీ నుంచి జులై 12 వరకు ఎంబీసీ %స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుని సంబంధిత పత్రాలను నాగర్ కర్నూల్ జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జులై 14వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా సమర్పించాలని ఆయన వెల్లడించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎంబీసీ నిరుద్యోగ యువతీ, యువకులు మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం హైదరాబాద్ లో ఉచితంగా అందించే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి, సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

## పాలెం వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖి చేసిన జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం వెంకట దాసు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండలం పరిధిలోనిపాలెం గ్రామంలోని మూడు వసతిగృహాలను నాగర్కర్నూల్ జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట దాసు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ బాదావత్ సంతోష్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి ఆదేశానుసారం ఈరోజు స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రియాంకతో కలిసి పాలెం గ్రామంలోని ఎస్సీ బీసీ బీసీ రెండు హాస్టల్స్ ను (వసతిగృహాలను) సందర్శించి అక్కడ ఉన్న పరిసరాలను వంటగదిని వంట సామాగ్రిని నీటి నిల్వలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ వసతిగృహాల నందు విద్యార్థులు సమూహంగా ఉన్నందున గజ్జి (తామర) చర్మ వ్యాధులు ఫంగల్ ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అదేవిధంగా పరిశుభ్రమైన నీటిని వాడనిచో వాంతులు నీళ్ల విరోచనాలు జాండీస్ టైఫాయిడ్ వచ్చే అవకాశాలు ఉన్నట్టు తెలియజేశారు అదే విధంగా వర్షాకాలం నందు ఈ నాలుగు నెలలు దోమలు ఈగలు అధికంగా ఉత్పత్తి జరుగుతుందని వాటి దోమల వల్ల వచ్చే చికెన్ గున్యా డెంగ్యూ మలేరియా ఫైలేరియా మెదడు వాపు తో పాటు ఇతరతర వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత హ్యాండ్ వాష్(భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత ప్రతి ఒక్కరూ సబ్బుతో సూచించిన ప్రకారం చేతులు కడుక్కోవాలి అని తెలియజేయడం జరిగింది) యొక్క ప్రాముఖ్యత వారానికి ఒకసారి గోళ్లు కట్ చేసుకోవాలని సూచించడం జరిగింది. పరిసరాల పరిశుభ్రత వంట గదులను పరిశీలించిన తర్వాత సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక గారు మాట్లాడుతూ హాస్టల్లో ఉండే విద్యార్థిని విద్యార్థులకు వార్డెన్స్ శ్రద్ధతో తమ పిల్లలుగా భావించి వారి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏదేని వైద్య సహాయం అవసరం ఉంటే స్థానికంగా ఉండే వైద్య సిబ్బందితో సంప్రదించాలని సూచించారు ఇంకా ఏమైనా ప్రాబ్లం అధికంగా ఉంటే 24 గంటలు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సేవలు వినియోగించుకోవాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో ఎంపీహెచ్వో బాదం రాజేశ్వర్ హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ ఏఎన్ఎం గజవర్ధనమ్మ మల్లిక ఆశా వర్కర్లు పార్వతి షమీం విజయ లీల వరలక్ష్మి జయమ్మ హాస్టల్ వార్డెన్సు (హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ యాదయ్య జయశంకర్ సుధాకర్ మరియు హాస్టల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## గ్రామాల్లో పీర్ల సంబరాలు : జులై 6న మొహరం



**లింగాల,మేజర్ న్యూస్:** తప్పెట దరువులకు దూలా, అసోన్ దూలా అంటూ అలాయి చుట్టు యువకులు చిందులు వేస్తూ ఎంతో ఉత్సాహంగా గ్రామాలలోను, పల్లెలలోను సాగే పీర్ల పండుగ ఉత్సవాలు నల్లమల ప్రాంతంలోని లింగాల మండలంలోని అనేక గ్రామాలలో కొనసాగుతున్నది. తెలంగాణ పల్లెలలో పీర్ల పండుగ వచ్చిందంటే పది రోజుల పాటు ఎంతో సంబరంగా ఉత్సాహంగా హిందూముస్లిం అనే మత భావంలేకుండా అందరు కలిసి సంబరాలు జరుపుకో వడం అనవాయితీగా వస్తున్న సాంప్రదాయం. లింగాల మండలంలోని అన్ని గ్రామాలలో అమావాస్య తర్వాత చంద్రోదయం కాగానే ఆ రోజు నుండే మసీదు (పీర్ల చావడి)లో పీర్లను నిలబెడతారు. మొహర్రం వరకు ఈ ఉత్సవాలు గ్రామాలలో జరుగుతూనే ఉంటాయి. ఈప్రాంతంలోని ప్రజలకు పీర్ల పండుగ సందర్భంగా పీర్లకు మొక్కుబడులు చెల్లించుకుంటే తమ కష్టాలు తొలగిపోతాయనే భావంతో రకరకాలైన మొక్కుబడులను చెల్లిస్తుంటారు. చాలా గ్రామాలలో పీర్ల పండుగను ముస్లింల కంటే హిందువులే ఎక్కువగా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. లింగాల మండలంలోని అంబటిపల్లి, కొత్తకుంటపల్లి, అవుసలికుంట, ధారారం, అప్పాయిపల్లి, సురాపూర్, రాయవరం, చెన్నంపల్లి, కోమటికుంట గ్రామాలలో పీర్ల పండుగ చాలా ఘనంగా జరుగుతుంది. పది రోజుల పాటు పెద్ద ఎత్తున జరుపుకునే ఈ ఉత్సవాలు వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తుంటారు. గ్రామాలలో పీర్లను చావిడిలో ప్రతిష్ఠించిన తర్వాత పీర్ల చావిడి ఎదుట పెద్ద అగ్నిగుండం (అలాయి) ఏర్పాటు చేసి మొహరం పండుగ వరకు రాత్రి మొత్తం అగ్నిగుండం చుట్టూ యువతీ, యువకులు కలిసి అలాయి పేరుతో ఆటలు ఆడుతారు. హిందూ, ముస్లింల ఐక్యతకు మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పీర్ల పండుగ ఉత్సవాలు లింగాల మండలంలో ఘనంగా, ఉత్సాహంగా జరుగుతున్నాయి.

## ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - జిల్లా ఎస్పీ.టి. శ్రీనివాసరావు




**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ. టి.శ్రీనివాసరావు సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్యాలయంలో వివిధ శాఖల సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించి, సమస్యను పరిష్కరించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పని ప్రదేశంలో ఉన్న పిల్లలను పోలీసు బృందాలు, వివిధ శాఖల సమన్వ యంతో దాడులు నిర్వహించి, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందాలు పట్టుబడిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించి, అనాథలుగా ఉంటే వారిని కేర్‌హోమ్‌కు తరలించే ప్రక్రియను దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098కు డయల్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. అలాగే గత సంవత్సరం లో రెస్క్యూ చేసిన వారి వివరాలు తెలుసుకోవాలని, వీరిలో నిజంగా ఎంత మంది బాగుపడ్డారో వంటి వివరాలు నమోదు చేసుకోవాలని, చిన్నారులను రెస్క్యూ చేసే సమయంలో వారిని ఎడ్యుకేట్ చెయ్యాలని, చైల్డ్ లైన్ వారికి పోలీస్ వారి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రతి ఏటా జూలై 1 నుంచి 31వ తేదీ వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ ముస్కాన్-10లో భాగంగా గతేడాది చాలా మంది పిల్లలకు వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ. సునంద, ఆర్డిఓ.అలివేలు, డిఎస్పీ. మొగిలయ్య. ఎస్సీ వెల్ఫేర్ అధికారి విశిత,లేబర్ ఆఫీసర్. మహేష్ కుమార్.,హెల్త్ డిపార్ట్మెంట్. ప్రసన్న రాణి,సిడబ్ల్యూసి చైర్మన్. సదానందం, డిప్యూటీ సిపిఓ. హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్.దశరథం,స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్. ప్రియాంక, డిసిపి. నరసింహ, చైల్డ్ లైన్., శివలీల,ఆర్ డి ఎస్ ఐ ఎన్జీవో. చిన్నమ్మ థామస్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**నర్వ మేజర్ న్యూస్:** పాతర్ చెడు గ్రామ శివారులో పేకాటరాయుళ్లపై దాడి చేసి వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ పబ్బతి రమేష్ తెలిపారు. శుక్రవారం రోజు మధ్యాహ్నం పాతర్చెడు గ్రామ శివారులో గల ముష్టి శేఖర్ వ్యవసాయ పొలంలో చెట్టు కింద పేకాట ఆడుతున్న, జంగం రెడ్డి పల్లి గ్రామానికి చెందిన దుప్పల్లి సాయి, మోట్ల గోపాల్, మోట్ల బాబు, మోట్ల భగవంత్, మరియు జెత్రం నందు, డబ్బులు బెట్టింగు పెట్టి పేకాట ఆడుతుండగా నర్వ పోలీస్ వాళ్ళు దాడి చేసి పట్టుకోవడం జరిగింది అని నర్వ సబ్ ఇన్స్పెక్టర్ పబ్బతి రమేష్ తెలిపారు. బెట్టింగ్ పెట్టి ఆడుతున్న నగదును 5280 రూపాయలను స్వాధీనం చేసుకుని సదర్ వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ పి. రమేష్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆలేరు ఉన్నంత పాఠశాల విద్యార్థులు ఎంపిక



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లాలో కల్వకుర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నంత పాఠశాలలో జూన్ 22 తేదీన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్లు తెలకపల్లి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఆలేరుకు చెందిన ఇద్దరు విద్యార్థినీలు ఏడో తరగతి చదువుతున్న ఎం మధుప్రియ అండర్ 14. స%శీ%. విభాగంలో ట్రై య తాలిన్ గ్రూప్ సి విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయింది మరియు ఏ మహాలక్ష్మి అండర్ 12. సం. బాలికల విభాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో ప్రతిభ కనబరిచిన రాష్ట్రస్థాయికి ఎంపిక అయింది జూలై ఆరవ తేదీన హనుమకొండ జిల్లాలో జరుగుచున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి నరహరి ఫిజికల్ డైరెక్టర్ ఏ బాలయ్య తెలిపారు వీరి ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు విద్యార్థులను అభినందించారు.

## శాకాంబరీ మాత అలంకారంలో శ్రీ అంబభవాని అమ్మవారు

### - 41 రకాల పిండివంటలతో కూరగాయలతో అమ్మవారికి పుట్టింటి సారే గా నైవేద్యం



**కొత్తకోట రూరల్ మెజర్న్యూస్:** కొత్తకోట పట్టణంలో కొలువై ఉన్న ముగ్గురమ్మల మూలపుటమ్మగా నిత్యపూజలందుకునే అమ్మవారు. శ్రీ అంబా భవాని మాతగా కొలువై నమ్మి కొలిచిన వారికి శక్తి స్వరూపిణిగా అభివృద్ధి మార్గాన నడిపిస్తూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలను ప్రసాదించి వరాలిస్తున్న మహా మహిమాన్వితురాలు ఆషాఢమాసం రెండవ శుక్రవారం పురస్కరించుకుని అమ్మవారికి శ్రీపలు రకాల కూరగాయలతో శాకాంబరీ మాత గా అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు మఠం సాదాశివయ్య , మఠం ఆనందయ్య ప్రత్యేక పూజలు, ఆభిషేకాలు, అష్టోత్తరాలు నిర్వహించారు. అమ్మవారికి శుక్రవారం రోజున కొత్తకోట పట్టణ మహిళలు 41 రకాల పిండివంటలతో పుట్టింటి సారేగా అమ్మవారికి నైవేద్యం సమర్పించి అర్పించారు. ప్రత్యేక పూజలు సందర్భంగా మహిళలు పెద్దఎత్తున ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పొగాకు అనీల్ కుమార్ పాల్గొన్నారు.

## అంబాత్రాయ క్షేత్రంలో వైభవంగా ముగిసిన పంచముఖి వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలంలోని బిజ్వర్ గ్రామములోని అంబా త్రయ క్షేత్రంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన పంచముఖి వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం పూర్ణాహుతి కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి, అంబా త్రాయ క్షేత్ర వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి ఆధ్వర్యంలో, మొదటిసారి పంచముఖి వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు ఘనం గా నిర్వహించారు ఈసంద ర్భంగా స్వామీజీ మాట్లాడుతూ పూజలు యజ్ఞాలు అభిషేక కార్యక్రమాలు 18 మంది ఆచారుల చేత జపము, దర్పణం, 18 వేల వారాహి మాత మూలమం త్రం అవనం కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు , ఈ నవరాత్రులలో అమ్మవా రిని దర్శించుకున్న వారికి సర్వ శత్రు నివారణ సర్వ భాద లు నివారణ సర్వరోగ నివారణలతోపాటు సర్వసం పదలు కూడా సిద్ధిస్తాయని తెలిపారు అంగరంగ వైభవం గా నిర్వహించిన కార్యక్రమా నికి భక్తులు విశేషంగా తరలి వచ్చారు.

# ముఖ్యమంత్రి వెంటనే జూరాల ప్రాజెక్టును సందర్శించాలి

- జూరాల గేట్ల విషయంలో ఇన్ని రోజులైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు
- గేట్ల మరమ్మతుల విషయంలో వాస్తవాలను కప్పిపుచ్చుతున్న మంత్రులు,అధికారులు.
- ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించి వాస్తవ పరిస్థితులను వెల్లడించాలి సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ





**ధరూర్ మేజర్న్యూస్:** మండల కేంద్రంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులకు వరప్రదాయినిగా నిలిచిన జూరాల ప్రాజెక్టు ప్రమాదంలో పడటానికి పాలకులు చేసిన పాపలే కారణం అని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ అన్నారు. శుక్రవారం ఆయన జూరాల ప్రాజెక్టును సందర్శించి తెగిపోయిన క్రస్ట్ గేట్ల రోప్‌లను పరిశీలించారు. అక్కడే ప్రాజెక్టు అధికారులతో విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు లక్ష ఎకరాలకు సాగు నీరును అందించే జూరాల ప్రాజెక్టు పై స్థానిక పాలకులు అనుసరించిన నిర్లక్ష్య విధానాల వల్లే ప్రాజెక్టు ప్రమాదంలో పడటానికి కారణాలని విమర్శించారు. ప్రాజెక్టు నిర్వహణ క్రస్ట్ గేట్ల మరమ్మతుల విషయంలో అధికారుల నిర్లక్ష్యం కనబడుతోందని ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి లోపాలను సరి చేయడంలో నిర్లక్ష్యం చేసిందని అన్నారు. 8 గేట్లు రోప్ లు తెగిపోయి ప్రమాదంలో ఉంటే ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. వెంటనే ముఖ్యమంత్రి జూరాల ప్రాజెక్టును సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. క్రస్ట్ గేట్లరోప్‌లను నాలుగు ఐదు సంవత్సరాల ఒకసారి మార్చాల్సి ఉన్నా ఎనిమిది పది సంవత్సరాలుగా మార్చడం లేదని కనీసం రోప్ లకు గ్రీసు వేయటంలో కూడా అధికారులు నిర్లక్ష్యం చేశారని గేట్ల నిర్వహణ మరమ్మతుల విషయంలో అధికారులు, కాంట్రాక్టర్లు అవినీతికి పాల్పడుతు న్నట్టుగా రైతులు చెబుతున్నారని వాటిపై విచారణ జరపాలని అన్నారు. ఆల్ ఇండియా కిసాన్ సభ అఖిలభారత ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు బహుళార్థ సాధక ప్రాజెక్టు అని ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల ఎకరాల సాగు భూమికి నీరు అందించే ఇంతటి ప్రాజెక్టుకు గత బడ్జెట్లో 17 కోట్లు కేటాయిం చారని కానీ ఒక్క పైసా ఖర్చు చేయలేదని మళ్లీ ఈసారి కూడా 17 కోట్లే కేటాయించారని ఖర్చు చేయడంలో ప్రభుత్వాలు తాత్సారం చేయకూడదని అన్నారు. వాహనాల రాకపోకలకు ప్రత్యామ్నాయ బ్రిడ్జి నిర్మాణం కోసం 122 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని కానీ గతంలో కూడా ఇటు వంటి అనేక జీవోలు విడుదల చేసి మధ్యలో ఆగిపోయాయని, ప్రభుత్వము తక్షణమే బ్రిడ్జికి టెండర్లు వేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పాలమూరు జిల్లా ఇప్పటికి వెనుకబడి ఉందని ఈ జిల్లా నుండి కూలీలు ఇప్ప టికీ వలసలు వెళ్తున్నారని పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులు అన్నీ పూర్తి కావాలంటే ప్రభుత్వం తక్షణమే 2500 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి మాట్లాడుతూ 18 టిఎంసిల సామర్థ్యం గల జూరాల ప్రాజెక్టును పాలకుల అసమర్ధ విధానాల వద్ద 9 టీఎంసీలకు పరిమితం చేశారని విమర్శించారు. జూరాల నిర్వహణకు సంబంధించిన సీఈ కార్యాలయాన్ని గద్వాల నుండి తరలిస్తున్న సందర్భంగా ప్రస్తుత అధికార ప్రతిపక్షాలు కనీసం మాట మాత్రమైన ప్రశ్నించలేదని విమర్శించారు. నీటిపారుదల, రోడ్లు భవనాల శాఖ సమన్వయ లోపం వల్ల పరిమితికి మించి వాహనాల రాకపోకలను అరికట్టలేకపోయారని విమర్శించారు. పాలకుల అసమర్థ విధానాలు రైతుల శాపాలుగా మారాయని ప్రస్తుత ప్రాజెక్టు భద్రతకి తీవ్ర ముప్పు ఏర్పడే పరిస్థితి ఎదురయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు ఆర్.శ్రీరామ్ నాయక్‌గద్వాల, వనపర్తి జిల్లాల కార్యదర్శులు ఏ.వెంకటస్వామి, పుట్ట ఆంజనేయులు నాయకులు ఎండి. జబ్బార్, ఎండి. మహమూద్, బాల్ రెడ్డి, గోపి, ఉప్పేర్ నరసింహ, రేపల్లె దేవదాసు, పరంజ్యోతి, ఈదన్న, మంచాల నరసింహ వెంకటస్వామి, రామకృష్ణ, గజేంద్ర, వీరేష్, పవన్, మేకల నరసింహులు, మోష, వినయ్, కృష్ణ,ఆనంద్,వెంకటరామయ్య తో పాటు గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దమందడి మండలంలో బిజెపి విజయ సంకల్ప సభ



**పెద్దమందడి మేజర్న్యూస్:** శుక్రవారం రోజు పెద్దమందడి మండల సంకల్ప సభ బిజెపి మండల అధ్యక్షుడు ముప్పూరి చెన్నయ్య అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది ఈ సభకు ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మండల ఇన్చార్జి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తున్న సహాయం అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు కాంగ్రెస్ అధికారంలోకి సంవత్సరం పూర్తయిన ఆర్ గ్యారంటీలకు ప్రజలకు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైంది రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని అధికారం అనుభవించాలని అని ధ్యాసే తప్ప ప్రజలకు గ్రామాలకు మంచి చేయాలని ఆలోచన ఈ పార్టీలకు లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామ పంచాయతీకి ఇచ్చిన నిధులు మౌలిక సదుపాయాల కల్పన కోసం రైల్వే లైన్ నూతన హైవేలు కొత్తగా 86 విమానాశ్రయాలు ఈరోజు దేశం ప్రపంచ ఆర్థిక రంగంలో నాలుగో స్థానానికి చేరడంలో నరేంద్ర మోడీ పాత్ర గణనీయంగా ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రాధమ్మ, బిజెపి మాజీ మండలాధ్యక్షుడు కావలి తిరుపతయ్య,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు యాదయ్య బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు రామ్ నరేష్,బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు సుక్క మధు, దత్తాత్రేయ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు విటల్ రెడ్డి, విష్ణువర్ధన్,%య% బాలరాజు ,కృష్ణయ్య, కిషన్ నాయక్, బాబన్న,స్వాతి, బీజేపీ మండల ఉపాధ్యక్షులు ఏర్పుల రాము, రవి, చిన్న గుంట రాము, జి వెంకటేష్, మండల కార్యదర్శి రవి,యువమోర్చా మండల అధ్యక్షుడు రుక్మారెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సరస్వతి, బూత్ అధ్యక్షులు యాదయ్య, హనుమంతు నాయక్, లాల్ సింగ్, పురుషోత్తం, అనిల్ యాదవ్, రామకృష్ణ, వెంకటాచారి, శివకుమార్, కావలి ఆంజనేయులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలపై ఎంఈఓకు ఫిర్యాదు



**కల్వకుర్తి మేజర్న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ లో గల శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం విద్యాస్థలి ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యాప్స్ పేరుతో అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం కల్వకుర్తి ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ శంకర్ నాయక్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని ఇటీవల బుక్ స్టోర్ ను మున్సిపల్ అధికారులు సీజ్ చేయడం జరిగిందని ఎంఈఓ తెలిపారు, బుక్స్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక డబ్బులు వసూలు చేసిన శ్రీ చైతన్య యజమాన్యం కు రికవరీ డబ్బులు ఇవ్వాలని ఇటీవల ఆదేశాలు ఇచ్చినట్లు ఎంఈఓ వివరించారు, అవసరం ఉన్న వారికే బుక్స్, యాప్స్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు, శ్రీ చైతన్య యజమాన్యంతో మాట్లాడి డబ్బులు రికవరీ అయ్యేవిధంగా చూస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు, నిబంధనల ప్రకారమే ప్రైవేటు పాఠశాలలు నడుపుకోవాలని ఉల్లంఘన చేస్తే చర్యలు తప్పవని ఎంఈఓ శంకర్ నాయక్ హెచ్చరించారు, వినతి ఇచ్చిన వారిలో విద్యార్థుల తల్లిదండ్రులు కైలాష్, దీపక్, రాజు తదితరులు ఉన్నారు.

## రైతు గుర్తింపు కార్డ్ కోసం నమోదు ప్రక్రియ



**గుండుమాల్ మేజర్ న్యూస్:** గుండుమాల్ మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రైతు గుర్తింపు కార్డు కోసం వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన, స్టేట్ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (%ణడీు%) ప్రాజెక్ట్ ,మరియు రాష్ట్ర కేంద్ర వ్యవసాయ శాఖ యొక్క ఇతర పథకాల కోసం ఈ కార్డ్ అనుసంధానం చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతు తప్పక వ్యవసాయ శాఖ వారి దగ్గర నమోదు చేసుకోవాలని తెలిపారు. ముఖ్యం గా %ఎవి-ఎఅయిఖ% డబ్బులు ఇక ముందు విడతల వారిగా పొందాటానికి తప్పక రిజిస్ట్రీ చేసుకోవాలని తెలిపారు. రైతులు ఆధార్ మరియు ఆధార్ అనుసంధానం కలిగిన మొబైల్ ఫోన్ తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గుండుమల్ మండల %ూజుూ% లు కె.తిరుపతి నరేందర్ హర్షవర్ధన్ పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు, తొలగింపు పై బిఎల్ఓలకు శిక్షణ



**కోడేరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తహసిల్దార్ విజయ్ కుమార్ బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్ హాజరై మాట్లాడారు. కొత్త ఓటర్ల నమోదు విషయంపై, అలాగే చనిపోయిన ఓటర్ల తొలగింపు పై పాటించవలసిన నియమ నిబంధనల గురించి ఆయన మాట్లాడారు. ఓటర్ గుర్తింపు కార్డులో ఏవైనా సవరణలు ఉన్న ఫామ్ 8 ద్వారా ఎలా దరఖాస్తు చేసుకోవాలి, అట్టి దరఖాస్తులను ఎలా పరిష్కరించుకోవాలి వంటి విధివిధానాలపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ శ్రీకాంత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడే.. ప్రయాణికులకు తప్పని తిప్పలు



**మల్దకల్ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో చిన్నపాటి వర్షం కురిసిన చాలు హెచ్.పి పెట్రోల్ బంక్, బస్టాండు నుండి యూనియన్ బ్యాంక్ వరకు ప్రధాన రహదారిపై షాపుల ముందు వర్షపు నీరు చెరువులాల తలపిస్తున్నాయి. వాహనదారులు, షాపుల వారికి, ఇటు కాలనీ వాసులు ఇంటికి వెళ్లాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పన్నుల విషయంలో ముక్కు పిండి వసూలు చేసే పంచాయతీ కార్యదర్శులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు.అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉంది. వర్షం నీరు రోడ్డుపై నిల్వ ఉండడంతో పలు రకాల అంటువ్యాధులు వ్యాపిస్తున్నాయని అలాగే రహదారిపై నీరు నిలువ ఉండడంతో గోతులు తెలియక తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతు న్నారు. దీనివల్ల నిత్యం రాకపోకలు సాగించే వాహనాలు, ప్రయాణికులు, గ్రామస్తులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ప్రభుత్వాలు మారుతున్నాయని గాని, తమ గోడును పట్టించుకునే నాథుడే కరువయ్యారని, ప్రయాణికులు ప్రజలు తమ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఎన్నో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఎన్ని ప్రభుత్వం మారుతున్న వారి తిప్పలు తప్పడం లేదు. గ్రామస్తుల గోడును వినే నాథుడు కరువయ్యాడు. ఇప్పటికైనా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు తాము పడుతున్న బాధను గ్రహించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించాలని మండల ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరవేయాలి

- తెలంగాణ అభివృద్ధి కెసిఆర్ వల్లే సాధ్యం
- మళ్లీ కేసీఆరే కావాలంటున్న ప్రజలు
- గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గట్టు మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని కార్యకర్తలందరూ ఐకమత్యంగా ఉండి ఎన్నికలకు సిద్ధం కావాలని బాసు హనుమంతు నాయుడు పిలుపునిచ్చారు. గట్టుమండల కేంద్రంలోని అంబా భవాని దేవస్థాన ఆవరణలో ఏర్పాటుచేసిన మండల స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా బాసు హనుమంతు నాయుడు హాజరయ్యారు. బాసు హనుమంతు నాయుడు ని పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీతో,పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అదే విధంగా,అంబా భవాని అమ్మవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం, బిఆర్ఎస్ పార్టీ కట్టకు కొబ్బరికాయ కొట్టి,పార్టీ జెండాను సీనియర్ నాయకులతో కలిసి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పల్లెకు వెళ్లినా ఏ వాడకు వెళ్లినా మళ్లీ కేసీఆర్ సారే ముఖ్యమంత్రి కావాలంటున్నారని అన్నారు. తమకు సమయానికి రైతు బంధు వేయాలని వేడుకుంటున్నారన్నారు. కనీసం 30 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదన్నారు. ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ గ్రామంలో కూడా అభివృద్ధి చేయడం లేదని మండిపడ్డారు. అబద్ధపు హామీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడైనా రావచ్చని,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ శ్రేణులను బలపర్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలువాలని అలాగే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నాయకులంతా సమన్వయంతో పని చేసి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు.రానున్న రోజుల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, జి.రాఘవేంద్ర రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, శ్రీనివాస్ గౌడ్, చక్రధర్ రావు, అంగడి బస్వరాజు, మాజీ ఎంపిటిసి మహేశ్వరి రాము నాయుడు,పటేల్ జనార్దన్ రెడ్డి, బీచుపల్లి, గోవిందు, మోనేష్, జయసింహ రెడ్డి, తెరాస వెంకటేష్,చక్రధర్ రెడ్డి, గంజిపేట రాజు, వెంకటేష్ నాయుడు, జాంపల్లి భరత్ సింహారెడ్డి,బాసు గోపాల్, రాయపురం వీరేష్, నూర్ పాషా, రాజు నాయుడు,బోయలగూడెం నాగరాజు, గాజుల కృష్ణా రెడ్డి, తుమ్మలపల్లి మద్దిలేటి,వీరేష్ గౌడ్,కొళాయి భాస్కర్, తిమ్మప్ప, ఎండీ.మాజ్, కంగారు తిమ్మప్ప, బాసు బొజ్జయ్య నాయుడు, మహేష్ గౌడ్, రోళ్ల కృష్ణ, ముని మౌర్య, చాకలి శ్రీనివాసులు, గంగాధర్, గోవర్ధన్, నరసింహులు, వీరేష్, ఆంజనేయులు, రాజు, వెంకటేష్, నల్లగట్టు రాముడు మరియు మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓ మహిళను చితకబాదిన ఉగుడు బాబా

- అమాయక ప్రజలను టార్గెట్ చేస్తున్న బాబాలు
- మండల కేంద్రంలో ఇంత జరుగుతున్న పట్టించుకోని వైనం
- బిజెపి మండల అధ్యక్షుడు శంకర్



**మద్దూర్ మేజర్ న్యూస్:** మొహరం సందర్భంగా నేనే దేవున్ని అంటూ ఓ మహిళను కొరడాతో దారుణంగా చితకబాదిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న ఓ మసీద్ దగ్గర దారుణం జరిగింది. నేనే దేవున్ని అంటూ అమాయక ప్రజలను బాబాలు మోసం చేస్తూ, వారిని చిత్ర హింసలు పెడుతున్నారని, బిజెపి మండల అధ్యక్షులు శంకర్ మండిపడ్డారు. మంత్రాల, పేరుతో అమాయక ప్రజల దగ్గర వేలకు వేలు డబ్బులు వసూలు చేస్తూ, తమ జేబులను నింపుకుంటున్నారు. మండల కేంద్రంలో ఈ బాబాల వ్యవహారం కొనసాగుతున్న పోలీసులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. పట్టణ కేంద్రంలో ఉన్న ఓ మసీద్ దగ్గర విచిత్ర సంఘటన చోటుచేసుకుంది.ఓ బాబా ఊగుతూ నేనే దేవుడిని అని ఓ మహిళను దారుణంగా కొరడతో కొడుతు చిత్ర హింసలు పెట్టాడని తెలిపారు. ఆ మహిళ ను దొంగ బాబా కొరడతో కొడుతుంటే నొప్పి భరించలేక పక్కకు వెళ్లామని ప్రయత్నించిన, ఆ దొంగ బాబా దగ్గర పనిచేసే ఒక వ్యక్తి మళ్లీ ఆ మహిళను అసభ్యకరంగా, తాకరని చోట తాకుతూ, ముందుకు నెట్టి, ఆ మహిళను కొరడతో దారుణంగా చితకబాదాడు. ఆ బాబా కొడుతున్న బాధలకు తట్టుకోలేక ఆ మహిళ ఒక్కసారిగా కింద పడిపోయిందని అన్నారు. సీఎం ఇలాకలో ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే అటు మండల అధికారులు, పోలీసులు, ఎందుకు స్పందించడం లేదంటూ ఆయన హాగ్రహించారు. ఈ దృశ్యాన్ని అక్కడున్న ఒక వ్యక్తి తన ఫోన్లో బంధించి, సోషల్ మీడియాలో పెట్టడంతో అది కాస్త సోషల్ మీడియాలో వైరల్ గా మారిందని తెలిపారు. దేవుని పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న, ఇలాంటి దొంగ బాబాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హిందూ సంఘాలతో, మున్సిపాలిటీ కేంద్రంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

# రైతులను మోసం చేస్తున్న కంపెనీలు ఆర్గనైజర్ వ్యవస్థ

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో రైతులను మోసం చేస్తున్న కంపెనీలు, సీడ్ ఆర్గనైజర్ వ్యవస్థ అని గద్వాల బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే పత్తి పంట అత్యధిక సాగుచేసే ప్రాంతం ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నడిగడ్డ ప్రాంతమని,అలాంటి ప్రాంతంలో ఈ రోజు రైతును నట్టేట ముంచేస్తు నిట్టనిలువునా మోసం చేస్తున్న కంపెనీలపై చట్టరీత్య చర్యలు తీసుకుని రైతుకు న్యాయం చేయాలని జిల్లా బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. రైతులను పంట వేసుకోవాలని ప్రోత్సహించిన విత్తన కంపెనీలు, ఆర్గనైజర్ల మాటలను నమ్మి రైతులు పెట్టుబడిని అప్పుగా తెచ్చుకొని పంట వేసుకుంటే ఈ రోజు అదే కంపెనీలు మేము మీతో విత్తనాలు కొనం కొంటె ఎకరాకు 2 కింటాలు, కింటాన్నారమా పరిమితికి మించి మేము తీసుకోవడం కుదరదని హుకుం జారీ చేస్తూ రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్న కంపెనీలపై రైతుల తరపున బీజేపీ పార్టీ పోరాటం చేస్తుందని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు. పత్తి పంట వేసి నష్టపోయిన రైతుకు ఆ నష్టాన్ని పూర్తి బాధ్యతను కంపెనీలతో పాటు,ఆర్గనైజర్ లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీడ్ పత్తి పంటను సాగు చేసి నష్టపోయిన రైతుల తరపున ఈ నెల 7వ తేదీ సోమవారం రోజు పాత బస్టాండ్ దగ్గర ధర్నా కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి జిల్లా నుండి రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట్రాములు, జిల్లా ఐటి సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్, జిల్లా ఉపాధ్యక్షుడు దరూర్ కిష్టన్న, మల్దకల్ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, బిజెపి నాయకులు తిమ్మన్న,బల్రి తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధుల రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి
## చెన్నంపల్లి గ్రామంలో వైద్య శిబిరం
## లింగాల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ భూపాల్





**లింగాల, మేజర్ న్యూస్:** వర్షాకాలంలో అంటూ వ్యాధులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ భూపాల్ సూచించారు. శుక్రవారం లింగాల పీహెచ్సీ ఆధ్వర్యంలో చెన్నంపల్లి గ్రామ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు పుట్టకుండా కుట్టకుండా ప్రజలు నివారణ జాగ్రత్తలు పాటించాలని అన్నారు. దోమ కాటు వ్యాధులైన డెంగ్యూ, చికున్ గున్యా, మలేరియా రాకుండా గ్రామస్తులు ప్రతి శుక్రవారం డ్రైడే (పొడి దినం) పాటించాలని సూచించారు. ఇంట్లో పనికిరాని వస్తువులైన పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ సీసాలు, డిస్పోజబుల్ టీ గ్లాసులు తదితర పనికిరాని వస్తువులు లేకుండా చేసుకోవాలన్నారు. ఇంట్లో కూలర్ ఉంటే దానిలో నీరు తీసివేయాలన్నారు. ప్రతి శుక్రవారం ఇంటిలో నీరు నిలువ ఉంచే నీటి తొట్టెలు, కుండలు, ప్లాస్టిక్ డ్రమ్ముల లోని నీటిని తీసివేసి, కొబ్బరి పీచుతో గట్టిగా రుద్ది కడిగి 30 నిమిషాలు తడి లేకుండా ఆరబెట్టుకోవాలన్నారు. అన్ని నీటి నిలువలపై మూతలు పెట్టుకోవాలన్నారు. తలుపులకు ఇంటి కిటికీలకు ఇనుప జాలీలను మెష్ లను పెట్టుకోవాలన్నారు. దోమతెరలను వాడాలన్నారు. ఎవరికైనా జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. కలుషితమైన నీరు ఆహారం ద్వారా వచ్చే టైఫాయిడ్ ,నీళ్ళ విరేచనాలు రాకుండా శుభ్రమైన నీటిని తాగాలని అన్నారు. చేతులను సబ్బుతో తప్పనిసరిగా కడుక్కోవాలని అన్నారు. అవసరమైతే నీటిని కాచి వడపోసి చల్లార్చి తాగాలని సూచించారు. వైద్యశిభిరంలో 152 మందికి పరీక్ష నిర్వహించి మందులు అందజేసినట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించి, డ్రై డే గురించి అవగాహన కలిగించి లార్వాలు ఉన్న నీటిలో టెమిపాస్ పిచికారి చేశారు. ఇంకా గ్రామములో నీరు నిలువున్న గుంతలలో లార్వాలు పెరగకుండా ఆయిల్ బాల్స్ వేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట డివిజన్ ఉప మలేరియా అధికారి బికులాల్, పర్యవేక్షకురాలు శాంతమ్మ, హెల్త్ అసిస్టెంట్ మల్లేష్, స్వామిలాల్, హాథిరాం, మంత్రియా , ఏఎన్ఎం యదాభాయ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంపెనీలకు సంబంధం లేకుండా సీడ్ పత్తి విత్తనాలు అందజేసిన ఆర్గనేజర్లపై చర్యలు తీసుకోవాలి

**రైతులను మోసం చేస్తున్న సీడ్ పత్తి ఆర్గనైజర్లపై సిబి,సిఐడి దాడులు చేయాలి**

**యువజన కాంగ్రెస్ గద్వాల తాలుకా జనరల్ సెక్రటరీ ధరూర్ రవి**



**ధరూర్ మేజర్ న్యూస్ :** రైతులను మోసం చేస్తూ నడిగడ్డలో రాజకీయంగా ఆర్థికంగా ఎదగడానికి దోహద పడుతు రైతులను అడ్డుపెట్టుకుని కుట్రలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ధరూర్ రవి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నడిగడ్డ ప్రాంతంలోని గద్వాల నియోజకవర్గంలోని గద్వాల, కేటిదొడ్డి, మల్దకల్, గట్టు, ధరూర్ మండలంలోని రైతాంగం ఎక్కువగా సీడ్ పత్తిలో రెండు రకాల పంటల సాగుకు అనుకూలంగా ఉన్న ఈ ప్రాంత రైతులకు సీడ్ కంపెనీలకు సంబంధం లేకుండా మధ్యవర్తిత్వంగా నిలిచిన సీడ్ ఆర్గనైజేషన్ ఒక కమిటిగా ఏర్పడి రైతులను బ్లాక్ మెయిల్ చేస్తూ నిండా ముంచుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉన్నత స్థాయి అధికారులు కమీషన్ లకు బ్లాక్ మెయిల్ రాజకీయ నాయకులకు అందిన కాడికి దోచ్చుకొన్ని రైతులను మోసం చేస్తున్నారు. పైపైకి రైతులపై ప్రేమ చూపుతూ లోలోపల అందినకడికి దండుకోవడమే లక్ష్యంగా చేసుకొని రైతులను మెప్పించి ఇచ్చిన సీడ్ ఆర్గనైజర్లపై సిబి,సిఐడి దాడులు చేయాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేస్తున్నాను. ఇప్పటికైన రైతులు మెలుకోవాలని దోపిడీ దొంగల మాటల పట్ల అప్రమత్తం ఉండాలని ,వారి రాజకీయ పబ్బం గడుపుకునేందు రైతులపై కపటిప్రేమ చూపుతూ సీడ్ పత్తి రైతులను అదుకోవాలని సమావేశాలు మీటింగ్ లు ఏర్పాటు చేసి మరోసారి రైతులను మోసం చేస్తున్నారే తప్ప రైతుల మేలు కోసం కాదని ధరూర్ రవి అన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల చట్టాలను పునరుద్ధరించాలి

**- ఈనెల 9న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి**

**- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహా**



**గద్వాలటౌన్ మేజర్‌న్యూస్:** భవన నిర్మాణ కార్మికుల చట్టాలను పునరుద్ధరించి కేంద్రం తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని శుక్రవారం గద్వాల మండలంలోని శెట్టి ఆత్మూర్,మదనపల్లి గ్రామాలలో కార్మికులతో కలిసి సమ్మె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక చట్టాల సవరణ ద్వారా భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం దశాబ్దాల పోరాట ఫలితంగా భవన నిర్మాణ కార్మికులు సాధించుకున్న కేంద్ర చట్టం 1966, అంతరాష్ట్ర వలస కార్మికుల చట్టం 1979, కాంట్రాక్టు కార్మిక చట్టం 1970,తదితర 29 కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని అన్నారు. కార్మిక సంఘాల ప్రతినిధులతో వెల్ఫేర్ అడ్వైజరీ కమిటీని నియమించకుండా, కార్మికుల సంక్షేమం కోసం నిధులు ఖర్చు చేయకుండా ఇతర రంగాలకు నిధులను మళ్లిస్తున్నారని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వివాహ ప్రసూతి మరణానికి సంబందించిన కోట్లాది రూపాయలు కార్మికుల ఖాతాలలో జమ చేయకపోగా, భవన నిర్మాణ వెల్ఫేర్ రంగాన్ని ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ద్వారా గతంలో ఉన్న సంక్షేమ పథకాలు తగ్గించి, ఇచ్చే ఆర్థిక సాయం కూడా తగ్గిస్తారని,ప్రస్తుతం అన్ని రకాల నిర్మాణ పనుల వద్ద ప్రమాదాలలో గాయపడి, మరణించిన నష్టపరిహారం అందుతున్నాయని అదే లేబర్ కోడ్ లు అమలు అయితే 12 అడుగుల ఎత్తులోపు నిర్మాణాల వద్ద, భవనాల్లో రిపేర్లు మార్పులు చేర్పుల పనులకు చమురు గ్యాస్ సంస్థల నిర్మాణాల్లో పనిచేసే కార్మికులకు ఈ చట్టం వర్తించదని తెలిపారు. నిధుల వసూళ్లలో మార్పులు చేస్తూ యజమాని చెప్పిన విధంగానే వసూలు చేయాలని నిబంధనలు పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు చంటి, బతుకన్న, యాకుబ్, శ్యామ్ ప్రభుత్వ పాఠశాలల పారిశుధ్య కార్మికులు భాగ్యమ్మ, కిష్టమ్మ, లక్ష్మి వివోఏ వెంకటేష్ గ్రామ పంచాయతీ కార్మికులు బొజ్జన్న, శ్రీను, పరశురామ్, అంజిలన్న, ఆశ కార్యకర్తలు రత్నమ్మ, పద్మమ్మ రైతులు వెంకటేష్,శ్యామ్ కార్మికులు సురేష్, వెంకటన్న, అనిల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

**- నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలి : డివైఎఫ్ఐ**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువత హక్కుల సాధనకై చలో సచివాలయం ముట్టడికి శుక్రవారం భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బయలుదేరిన డివైఎఫ్ఐ నాయకులను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులచే అక్రమ అరెస్టులు చేయించడాని డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు వర్ధ%శీ% సైదులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ శుక్రవారం డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ చలో సచివాలయా కార్యాలయాన్ని ముట్టడికీ బయలుదేరుతున్న డివైఎఫ్ఐ నేతల అరెస్టు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. డివైఎఫ్ఐ నాయకులు వర్ధన్ సైదులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు అక్రమ అరెస్టులు చేయించడం సిగ్గుచేటు అన్నారు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాలయాపన చేయడం సరికాదని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకి ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకి రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరికీ వర్తిస్తామని చెప్పి నేటికీ అమలు చేయకపోవడం చాలా బాధాకరమని వారు అన్నారు. రాష్ట్ర సర్కార్ అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకి 4000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇప్పటివరకు ఆ సమస్యపై రాష్ట్ర అధికారులు మాట్లాడ లేకపోవడం చాలా బాధాకరమని వారు అన్నారు. సమస్యలు పరిష్కారం చేయకుండా ఎన్ని అక్రమ అరెస్టులు నిర్బంధాలు పెట్టిన చలో సచివాలయాన్ని ముట్టడిని విజయవంతం చేశామని వారు తెలిపారు. సమస్యలు పరిష్కారం చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులను కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో పోరాడుదాం



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గొర్రెల మేకల పెంపకదారుల సంఘం ఆధ్వర్యంలో కన్కప్ప అధ్యక్షతన దొడ్డి కొమురయ్య వర్ధంతి సభను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ , మండల కార్యదర్శి అంజిలయ్యగౌడ్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య సాధారణ గొర్రెల కాపరుల కుటుంబంలో జన్మించి తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు అయినటువంటి గొప్ప వీరుడని కొనియాడారు. ఆ రోజుల్లో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దొరలు,జాగిర్దారుల ఆకృత్యాలకు అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని,కొమరయ్య పోరాటం భూమికోసం,భుక్తి కోసం,సామాజిక సమానత్వం,వెట్టి చాకిరీ నిర్మూలన కోసం కుల వర్ణ వ్యవక్షలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. కొమరయ్య వీర మరణం ప్రేరణతో భూమి భుక్తి వెట్టిచాకిరి విముక్తి కోసం సాయుధరైతాంగా పోరాటం సాగిందన్నారు. తెలంగాణలో పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంచడం జరిగింది, నాలుగు వేలమంది అమరులయ్యారు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా దేశంలో భూసంస్కరణ చట్టాలు వచ్చాయన్నారు. ఈరోజు మతోన్మాదం పడగ విప్పి బుసలు కొడుతు ప్రజలమధ్య విద్వేషాలు రగిలిస్తోందన్నారు, పేదప్రజలు ఐక్యమత్యంగా ఉండకుండా పాలకులు కుట్రలు పన్నుతున్నారు ప్రజలు దీన్ని గమనించాలన్నారు. స్వాతంత్ర్యం పూర్వం తరువాత ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలు, హక్కులను కాలరాస్తూ రైతులను కూలీలను కార్మికులను కట్టు బానిసలుగా చేసే కుట్ర చేస్తుందన్నారు. యువత అంతా మత్తుకు బానిసై జీవితాలను కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువత అంతా చెడు మార్గంలో పోకుండా దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జోషి,గొర్ల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కన్వీనర్ మహేష్, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, కనకప్ప,ఉషనప్ప,మోహన్,శ్రీను భసంతు, గోవిందు, కమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యార్థుల మానసిక ఆందోళనల గురించి అధ్యాపకుల శిక్షణ కార్యక్రమం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులు. విద్యార్థుల కౌన్సిలర్ గా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అపాయింట్ అయిన అధ్యాపకులకు, తేదీ 3 జూలై 2025 నుండి, 4 జులై 2025 వరకు, అధ్యాపకులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ కళాశాల చదివే విద్యార్థుల యొక్క మానసిక ఆందోళనలు భయము ఒత్తిడి సూసైడ్, చట్టాల పై అవగాహన గురించి శిక్షణ కార్యక్రమం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల భవనం హైదరాబాదులో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో మొదటి రోజు కన్హా శాంతి వనం రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో, విద్యార్థుల మానసిక ఆందోళన, భయము, తొలగించటానికి హార్ట్ ఫుల్ నెస్ ఎక్స్పీరియన్స్ లైఫ్ ప్రోటీన్షియల్ వారి ఆధ్వర్యంలో మొదటి రోజు వివరించారు మరియు రెండవ రోజు హ్యూమన్ ట్రాఫికింగ్ పై మరియు డ్రగ్ మాఫియా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సి కృష్ణయ్య, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటకృష్ణ, ప్రవీణ్ కుమార్, బీరయ్య, యాదగిరి, వెంకటేష్ కురుమూర్తి, సునీల్ కుమార్, కల్పన, సువర్ణ, సాజిదా బేగం అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఐజేయు మహాసభను జయప్రదం చేయాలి



**కోడేరు, మేజర్‌న్యూస్ :** నాగర్‌కర్నూల్‌జిల్లా కేంద్రంలో మంగళవారం 08వ, తేదీ రోజు జరిగే టీయూడబ్ల్యూజే- ఐజేయు మహాసభను జయప్రదం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చీకిరాల పట్టాభి,మన్నె శ్రీనివాస్ రెడ్డిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్ కర్నూల్ నియోజకవర్గాల కమిటీ సభ్యులు, ఆయా మండలాల్లో ఉన్న యూనియన్ సభ్యులు ప్రతి ఒక్కరు విధిగా హాజరై సభను విజయవంతం చేయాలని చీకిరాల పట్టాభి,మన్నె శ్రీనివాస్ రెడ్డి లు కోరారు.సభకు రాష్ట్ర నాయకులు రానున్నారని తెలిపారు.

## చలో హైదరాబాద్ బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షుడు %డ% అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మరి అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం చలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగబోయే బహిరంగ సభకు బల్మూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి - ఏఎస్ఐ జనార్ధన్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఏఎస్ఐ జనార్ధన్ పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిధిలోని మరికల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత నియమాలు, పోక్సో చట్టం(లైంగిక నేరాల)పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ సీట్ బెల్టు,హెల్మెట్ ధరించాలని,మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీ స్టేడియానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



నవాబుపేట్ మేజర్ న్యూస్: తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న"సామాజిక న్యాయ సమరభేరి"సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా,టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన,జరగనున్న సభకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి పిలుపుమేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రయ్య ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. సభకు బయలుదేరిన నాయకులు ఏఎంసీ చైర్మన్ హరలింగం, మైసమ్మ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, మండల యువత అధ్యక్షులు నీలకంఠ, రమేష్ గౌడ్,శ్రీహరి, రాజశేఖర్, సంతోష్ నాయక్, నరేష్, మంగేష్ ,నర్సింలు, గోపాల్ యాదవ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించిన బీసీ కులాల ఐక్యవేదిక సభ్యులు



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** భూమికోసం , భుక్తికోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక , మన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆ మహానియుడికి కొత్తకోట చౌరస్తాలో బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ గౌనికాడి రాముల యాదవ్ ఆధ్వర్యంలోఘన నివాళులు. అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాజీ వార్డు సభ్యులు వెంకటన్న గౌడ్, రవీందర్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, సాయిలు యాదవ్, టీజీ మహేష్, రమేష్ చారి, శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం నెంబర్ బాద వెంకటేశ్వర్లు ,ఆర్యవైశ్య సంఘం నాయకులు,మాజీ ఉపసర్పంచ్ బోయెజ్ , జగ్గన్న, మోహన్ కుమార్ యాదవ్, నరసింహ శెట్టి, సాయి, రజక సంఘం నాయకులు లక్ష్మయ్య, నేను సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం వ్యాధులతో విద్యార్థులు జాగ్రత్త. - డాక్టర్ శ్రావణ్ కుమార్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిధిలోని యన్మన్ గండ్ల ప్రభుత్వ బిసి బాలికల వసతిగృహమును సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూడాలని,ఏమైనా వ్యాధి లక్షణాలు కనబడితే వెంటనే వైద్యులను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ బందెమ్మ,పీహెచ్ఎన్ బాలమ్మ,హెల్త్ అసిస్టెంట్ శరభలింగం,ఏఎన్ఎం కేజియా తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులు చలో హైదరాబాద్



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** హైదరాబాదులో ఎల్బీ స్టేడియంలో జరుగునున్న గ్రామ అధ్యక్షుల సమ్మేళనం బహిరంగ సభకు టీపీసీసీ ఉపాధ్యక్షులు అచ్చంపేట నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాలు మేరకు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులో జరిగే బహిరంగ సభకు తరలి వెళ్లడం జరిగింది.

## ఉరి వేసుకొని వృద్ధుడు మృతి



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** ఉరి వేసుకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని బెక్కెం లో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సుంకులయ్య (70) ఇంటి దగ్గర గత ఆర్నేళ్ల నుంచి ఒక్కడే నివాసం ఉంటున్నాడు. అతని భార్య, కుమారుడు హైదరాబాద్ లో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో మనస్థాపానికి గురై ఇంటి పక్కన చెట్టుకు ఉరి వేసుకొన్నాడు. చుట్టు పక్కల వారు చూసే లోగా మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయమై ఎలాంటి ఫిర్యాదు అందలేదని, కుటుంబ సభ్యుల సమక్షంలోనే మృత దేహాన్ని కిందికి దింపుతామని ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

## మాజీ సీఎం రోశయ్య సేవలు చిరస్మరణీయం : కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్య మంత్రి కొణిజేటి రోశయ్య రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో దివంగత రోశయ్య 92వ జయంతిని అధికారికంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమా ల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పలువురు ముఖ్యమంత్రుల వద్ద ఆర్థిక శాఖ మంత్రిగా రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను ప్రజ లు మర్చిపోలేదని, అనంత రం ముఖ్యమంత్రిగా తనదైన ముద్ర వేశారని ఆమె తెలిపా రు. ఈ కార్యక్రమంలో కలెక్ట రేట్ ఏవో జయసుధ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధి కారి ఉమాపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, డీపీఆర్ఓ రషీద్, జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, హౌసింగ్ పీ డీ శంకర్ నాయక్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు ఘన నివాళి. - జిల్లా ఎస్పీటి. శ్రీనివాసరావు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య పరిపాలనపై శ్రద్ధ, పని పట్ల నిబద్ధత,ఇవన్నీ ఆయన వ్యక్తిత్వానికి ఆయుధాలుగా నిలిచాయని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చెయ్యడంతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వంలో 16 సార్లు ఆర్థికశాఖ మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టి అరుదైన ఘనత సాధించారని తెలిపారు.రోశయ్య సుదీర్ఘ కాలంగా ప్రజాసేవలో నిమగ్నమై, చేసిన దేశసేవ, పరిపాలన పటిమ, నిష్కళంక రాజకీయ జీవితాన్ని స్మరించుకున్నారు.రాజకీయాల్లో ఉన్నతమైన నైతిక విలువలకు నిలయంగా నిలిచారని, ఆయన సేవా తత్వం, ప్రజలపట్లకలిగిన కట్టుబాటు ప్రతి అధికారికి ప్రేరణగా నిలిచయని,ఆయన ప్రజాసేవకు గౌరవంగా,ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డి. ఎస్పీ నరేందర్ రావు, కార్యాలయ ఏఓ సతీష్ కుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కె.రోశయ్య జయంతి, దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్‌గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతిని, తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి,వర్ధంతి వేడుకలను జరిపారు. రోశయ్య,దొడ్డి కొమురయ్య చిత్రపటాలకు స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్,జిల్లా సహకార అధికారి శంకరా చారి,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జి.శ్రీనివాస్,జిల్లా గృహ నిర్మాణ శాఖ పి.డి.వైద్యం భాస్కర్,కలెక్టరేట్ ఏ. ఓ సువర్ణ రాజ్ ఇతర అధికారులు, వివిధ సంఘాల నాయకులు కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎస్ఐ విక్రమ్‌కు అవార్డు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** నవాబుపేట్ ఎస్ఐ విక్రమ్‌కు జోగులాంబ జోనల్ స్థాయిలో, ఫోటోగ్రఫీ విభాగంలో తృతీయ బహుమతి పొందారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన జోనల్ లెవెల్ పోలీస్ డ్యూటీ మీట్-2లో, డీఐజీ ఎల్ఎస్ చోహన్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఎస్ఐ విక్రమ్‌కు మండలానికి చెందిన వివిధ రాజకీయ నాయకులు,పలువురు ప్రముఖులు, మండల ప్రజలు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఈడి నుశితను మర్యాదపూర్వకంగా కలిసిన దళిత జర్నలిస్టుల ఫోరం



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లాషెడ్యూల్ కులాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నుశిత నీ దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాసేపోగు జాన్, పివైఎల్ అధ్యక్షులు బీరెల్లి దానయ్య బృందం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జోగులాంబ గద్వాల జిల్లా షెడ్యూల్ కులాల కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో షెడ్యూల్ కులాలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు. అదేవిధంగా జిల్లాలో ఎస్సీ బిసి మరియు మైనార్టీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఈడి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. త్వరగా రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి యువ వికాసం నిధులు అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మనపురం రాముడు

## ఖర్గే సభ కు బయలుదేరిన గద్వాల నియోజకవర్గం నాయకులు - ఖర్గే సభ ను దిగ్విజయం చేద్దాం



**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు హైదరాబాద్‌లో లాల్ బహదూర్ స్టేడియంలో జరగబోయే రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనానికి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విచ్చేస్తున్న సందర్భంగా గద్వాల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గ్రామ గ్రామాల నాయకులు పట్టణ నాయకులు బయలుదేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సమావేశానికి బయలుదేరిన మిడ్జిల్ మండల కాంగ్రెస్ నాయకులు.



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న" సామాజిక న్యాయ సమరభేరి" సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా, టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన, జరగనున్న సభకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి పిలుపుమేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తంగెళ్ల అల్వాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. సభకు బయలుదేరిన నాయకులు మాజీ యం.పి.టి.సి మహమ్మద్ గౌస్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, వార్డ్ మెంబర్స్ ఒస్మాన్, కోట్ల పర్వతాలు, ఆడమ్, నరేందర్ రెడ్డి, బిక్షపతి, చంద్ర మౌళి, శివ, ఆంజనేయులు డైరెక్టర్లు, మండల యువత అధ్యక్షులు గోడ కృష్ణ యాదవ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# గద్వాల జిల్లా పోలీసులకు 12 పతకాలు

**- జోగులాంబ జోనల్ పరిధిలో జరిగిన పోలీస్ డ్యూటీమీట్ లో గద్వాల జిల్లాకు 3బంగారు, 6రజత, 3కాంస్య పతకాలు**

**- అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు**





**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జోగులాంబ జోనల్ - 7 స్థాయిలో రెండు రోజుల పాటు నాగర్ కర్నూల్ లో నిర్వహించిన పోలీస్ డ్యూటీ మీట్ లో జోగులాంబ గద్వాల జిల్లా కు 3గోల్డ్, 6సిల్వర్, 3కాంస్య పతకాలు సాధించినందుకు ఇట్టి పతకాలను పోలీస్ అధికారులు, సిబ్బంది జోగులాంబ జోన్ -7 డి.ఐ.జి. ఎల్.ఎస్.. చౌహాన్ ఐపీఎస్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా గద్వాల జిల్లా ఎస్పీ. టి.శ్రీనివాసరావు అధికారులను మరియు సిబ్బందిని అభినందించారు. పతకాలు సాధించిన పోలీస్ అధికారులు మెడికో లీగల్ ఓరల్ టెస్ట్ విభాగంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డికు సిల్వర్ మెడల్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ విభాగంలో శాంతి నగర్ ఎస్సై నాగ శేఖర్ రెడ్డి కు సిల్వర్ మెడల్, ఫింగర్ ప్రింట్ విభాగంలో పీఎస్సై.సతీష్ రెడ్డి కు సిల్వర్ మెడల్, బాంబు స్క్వాడ్ (గ్రౌండ్ సెర్చ్ విభాగంలో కానిస్టేబుల్స్ కిరణ్ కుమార్, మధు లకు గోల్డ్ మెడల్, రూమ్ సెర్చ్ విభాగంలో కిరణ్ కుమార్, మధు లకు బ్రాంజ్ మెడల్స్, కంప్యూటర్ అవేర్నెస్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ కు సిల్వర్ మెడల్, డాగ్ స్క్వాడ్ విభాగంలో కానిస్టేబుల్స్ రాఘవేంద్ర, సాదిక్ ల కు సిల్వర్ మెడల్స్, వీడియోగ్రఫి %d% ఫోటోగ్రఫీ విభాగంలో కానిస్టేబుల్ రంజిత్ కుమార్ కు గోల్డ్ మెడల్, బ్రాంజ్ మెడల్స్ మొత్తం 12 మెడల్స్ సాధించారు.

## గురుకులాల్లో విద్యా ప్రమాణాలపై పరిశీలన

**- జిల్లా కలెక్టర్ బాదావతసంతోష్ తనిఖీ**



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలుర, మరియు బాలికల సాంఘీక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గురుకులాల్లో అందించే వసతులు, ఉపాధ్యాయుల హాజరు, భోజన సౌకర్యం తదితర అంశాలను పరిశీలించి, విద్యార్థుల సమస్యలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ నేరుగా విద్యార్థులతోనే ఆరా తీశారు. బియాన్ని పరిశీలించి, బియ్యం, ఇతర సరఫరా స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. వండే బియ్యాన్ని ఒకరోజు ముందే శుభ్రం చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని, తాజా కూరగాయల నే వినియోగించాలని వంట మనుషుల కు కలెక్టర్ సూచించారు. విద్యార్థులతో ప్రత్యేకంగా కలెక్టర్ ముచ్చటించారు. భవిష్యత్‌లో ఏం కావాలనుకుంటున్నారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించాలి, సబ్జెక్టుల్లో వారీగా ప్రశ్నలను అడిగి విద్యార్థులతో రాబట్టారు. గురుకులాల్లో పాఠశాలలో ఏ వైనా సమస్యలుంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని ప్రిన్సిపల్ లను ఆదేశించారు. పాఠశాలలో చదువులు, వసతులు, సమస్యలు తదితర అంశాలను నిశితంగా కలెక్టర్ పరిశీలించారు.వర్షాకాలం అయినందున విద్యార్థులకు విష జ్వరాలు ప్రబలకుండా సరైన శానిటేషన్ పాటించాలని ప్రిన్సిపాల్

## జాతీయ పోలీస్ డ్యూటీ మీట్‌లో పతకాలను సాధించాలి

**- పోలీసులను అభినందించిన జిల్లాఎస్పీరావుల గిరిధర్**



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** జోనల్ డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులు జాతీయ స్థాయిలో సత్తా చాటాలని వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్అన్నారు . జోగులాంబ జోనల్ పరిధిలో జరిగిన పోలీస్ డ్యూటీమీట్ లో వనపర్తి జిల్లాకు బంగారు, 4 రజత 4 కాంస్య 5 మొత్తం 13 పతకాలు సాధించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో రెండు రోజులు నిర్వహించిన జోగులాంబ జోన్ - 7 జోనల్ పోలీసు డ్యూటీ మీట్లో వనపర్తి జిల్లా నుండి పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందికి జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపీఎస్ పతకాల అందజేసి అభినందించారు. వచ్చే నెలలో రాష్ట్రస్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొని మరిన్ని పతకాలు జోగులాంబ జోన్ -7 కు తమతమ జిల్లాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. వనపర్తి సీఐ,కృష్ణయ్య ఫోరెన్సిక్ సైన్స్ విభాగంలో బంగారు పతకం, ఫింగర్ ప్రింట్స్ విభాగంలో రజత పతకం సాధించారు. వనపర్తి షీ టీం ఎస్సై,అంజద్ ఫోటోగ్రఫీ విభాగంలో బంగారు పతకము, హ్యాండ్లింగ్ లిఫ్టింగ్ ప్యాకింగ్ విభాగంలో రజత పథకం సాధించారు. గోపాల్ పేట్ ఎస్సై, నరేష్ సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో రజిత సాధించారు. చిన్నంబావి ఎస్సై జగన్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ క్రిమినల్ లా న్ విభాగంలో వనపర్తి రూరల్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, క్రైమ్ సీన్ అబ్జర్వేషన్ విభాగంలో బంగారు పతకం. సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో పథకం సాధించారు. వనపర్తి టౌన్ కానిస్టేబుల్ రాజశేఖర్ కు సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో బంగారు పతకం, క్రైమ్ సీన్ అబ్జర్వేషన్ విభాగంలో రజత పథకం సాధించారు. పురేందర్ గౌడ్, రమేష్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, బాంబు డిస్పోజల్ టీం విభాగంలో కాంస్య పథకం సాధించారు. రవీందర్, గంగాధరు ఏ ఆర్ కానిస్టేబుల్స్ యాక్సిస్ కంట్రోల్ విభాగంలో కాంస్య పథకం సాధించారు. శేఖర్ ఏ ఆర్ కానిస్టేబుల్ డాగ్ స్క్వాడ్ విభాగంలో కాంస్య పథకం సాధించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇలాంటి డ్యూటీ మీట్ల ద్వారా వృత్తి నైపుణ్యాన్ని సాధించవచ్చని, కఠోర సాధన చేస్తే కేవలం వృత్తి నైపుణ్యంతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కబరచవచ్చని. జోనల్ స్థాయిలో కబరిచిన ప్రతిభనే రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలని ఎస్పీ అధికారులకు సూచించారు. విజయవంతంగా ఈ పోటీలను ముగించడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందనలు తెలియజేసారు. జోనల్ పోలీసు డ్యూటీ మీట్‌లో పథకాలు సాధించిన పోలీసు అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అభినందించి రాష్ట్రస్థాయిలో వరంగల్లో నిర్వహించే పోలీసు డ్యూటీ మీట్ లో పాల్గొని మరిన్ని పథకాలు సాధించి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ అన్నారు.

## అభివృద్ధిని జీర్ణించుకోలేక ఎమ్మెల్యే పై దుష్ప్రచారం.

**- తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సొంటం శశి కుమార్ గౌడ్.**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అభివృద్ధిని జీనించుకోలేక కొందరు బిఆర్ఎస్ నాయకులు పనిగట్టుకుని ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శశి కుమార్ గౌడ్ విమర్శించారు. శుక్రవారం ఈ సందర్భంగా శశి కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గం లో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు, విద్యావేత్త ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గత తొమ్మిది ఏళ్లుగా ఎమ్మెల్సీగా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా రాత్రి, పగలు ప్రజల కోసం శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు, ప్రజల నుంచి వస్తున్న ఆదరణను తట్టుకోలేక కొందరు బిఆర్ఎస్ నాయకులు కుట్రపూరితంగా ఎమ్మెల్యే పై పనిగట్టుకుని దుష్ప్రచారానికి దిగుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికైన నాటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం రూ. 600 కోట్ల నిధులను తీసుకొచ్చారని మరో400 కోట్ల అభివృద్ధి పనుల కోసం నిధులు తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉండేలనే దృఢ సంకల్పంతో ఆరు మండలాల రెండు మున్సిపాలిటీల్లో విద్య, వైద్యం, ఉపాధి పరిశ్రమల, రోడ్ల మౌలిక వసతుల కల్పన కోసం ఎమ్మెల్యే అనిత్యం పరితపిస్తున్నాడని తెలిపారు, ఇటీవలనే తలకొండపల్లి మండలం లో రూ. 200కోట్ల నిధులు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో శంకుస్థాపన చేయించారని ఆయన గుర్తు చేశారు. కొందరు బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే చేస్తున్నా అభివృద్ధి చూస్తుంటే ఇక్కడ మాకు రాజకీయ భవిష్యత్తు ఉండదని గ్రహించిన బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే పనితీరు పై సర్వే అంటూ ఫేక్ వార్తలును సామాజిక మాధ్యమంలో ప్రచారం చేస్తూ ఎమ్మెల్యే పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పైన అసత్యాలు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నేతలకు స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని శశి కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం
## సిఐటియు మండల కార్యదర్శి తిరుమలయ్య



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ఈ నెల 9 న జిల్లా కేంద్రంలో నిర్వహించే వ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులము అందరము పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి తిరుమలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఆయన తెలియజేశారు. అదేవిధంగా కార్మికులకు కనీస వేతనం 26000 నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. 13 కార్మిక చట్టాలలో రద్దు చేసి వాటి స్థానంలో ఆరోగ్యం వర్కింగ్ కండిషన్ కోడ్ మోడీ ప్రభుత్వం తెచ్చిందని తెలిపారు. 20 మంది లోపు కార్మికులు ఉంటే కాంట్రాక్టర్ లైసెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. అదేవిధంగా ఈనెల తొమ్మిది దేశ వ్యాప్త సమ్మెలో రాష్ట్రంలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## మండల పరిషత్ అభివృద్ధి అధికారికి సన్మానం



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ కు బైరంపల్లి బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎంపీడివో కార్యక్రమంలో కలిసి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం గౌడ్, రాఘవేంద్ర, బస్వరాజ్, పూజారినాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద వర్ధంతి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** హిందూ మత ఆధ్యాత్మిక రాయబారి" కర్మయోగి" స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి,నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాయకులు వైభవ్ రఘు, గణేష్ చారి,పోమాల రాములు, శ్రీశైలం,నర్సింలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్సిపాలిటీ అభివృద్ధిపై సమీక్ష సమావేశం
## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మద్దూర్ మేజర్ న్యూస్:** మండలానికి అవసరమైన అభివృద్ధి పనులపై అధికారులు తగు ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తెలిపారు. శుక్రవారం వి సి. హాల్లో మద్దూర్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై ప్రణాళికతో అధికారులతో సమీక్ష నిర్వహించారు. డ్రైనేజీ త్రాగునీటి సరఫరా స్కీం రూ .19 కోట్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డంపింగ్ యార్డ్ రూ. 6. 41 కోట్లు రోడ్లు 35 కోట్లు ఫేస్ 1, ఫేస్2 45 కోట్లు వైకుంఠధామం 3. 65 కోట్లు, ఇండోర్ స్టేడియం 7.67 కోట్లు కమర్షియల్ కాంప్లెక్స్ ఆడిటోరియం మినీ స్టేడియం పార్క్ కమ్యూనిటీ హాల్ శాదిఖాన తదితర వాటికి ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ఇన్ఫ్రాస్ట్రక్చరల్ డెవలప్మెంట్ వర్క్స్ క్రింద మద్దూర్ మున్సిపాలిటీ లో మొత్తం 340.07 కోట్ల ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ఈ. ఈ విజయభాస్కర్ రెడ్డి డి. ఈ. మల్లేష్ కమిషనర్ శ్రీకాంత్ ఏఈ మహేష్, యన్. సి. పి. ఈ. కన్సల్టెన్సీ వారు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ సాయుధ రైతంగ పోరాట యోధులు దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళు లర్పించారు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణలో నైజాం సర్కార్ రాజా కర్ల ఆకృత్యాలు దుర్మార్గమైన దోపిడీ వ్యవస్థ వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని ఆయన కొనియాడారు,ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సిఐటియు మండల కన్వీనర్ బాలయ్య ,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రజా నాట్యమండలి జిల్లా కన్వీనర్ జగన్, ముద్దమల్ల చంద్రయ్య, సిఐటియు నాయకులు పర్వతాలు, కృష్ణ, బీరయ్య, నరేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
## ప్రజా సంఘాలు




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి సిపిఐ కార్యాలయంలో శుక్రవారం వామపక్ష కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మోష అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ, సిఐటియు జిల్లా కార్యదర్శులు మోష, పుట్టాంజనేయులు టి యు సి ఐ జిల్లా నాయకులు గణేష్ లు మాట్లాడుతూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ మోడీ పాలనలో కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోట్లుగా అమలు విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతన చట్ట ప్రకారం 26 వేలు ఇవ్వాలని పంటలు పండించిన రైతుకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని పలు డిమాండ్లతో సమ్మె చేస్తున్నట్లు తెలిపారు ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాబర్ట్, వ్యవసాయ కార్మిక సంఘం భాష, ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయి లీల, లక్ష్మి, బాల్య నాయక్, నందిమల్ల రాములు, గట్టయ్య, నిక్సన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ లో రైతులకు సహకారానికి
## యంత్రాంగం సన్నద్ధం కావాలి: రాబర్ట్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ఖరీఫ్ లో సాగుకు సమయం వచ్చేసిందని అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో రైతులకు సహకారానికి ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధం కావాలని ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాబర్ట్ కోరారు. శుక్రవారం శ్వేత నగర్ కటికనేని గోపాల్ రావు భవన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈసారి తొలకరి వర్షాలు ముందే వచ్చాయని జూరాల నిండిందని, కేఎల్ఐ ఎత్తిపోతలకు నీరు అందించే శ్రీశైలం ప్రాజెక్టు నిండే స్థాయికి చేరిందన్నారు. కే ఎల్ ఐ, భీమా, జూరాల, రామన్ పాడు ప్రాజెక్టు నుంచి వనపర్తి జిల్లాలో సాగుకు పూర్తిస్థాయిలో నీటి విడుదల చేయలేదన్నారు. వనపర్తి కొల్లాపూర్ నియోజక వర్గాల్లో సుమారు లక్ష ఇరవై ఐదు వేల ఎకరాలకు సాగునీరు అందించే బీమా ఫెస్ టు ప్యాకేజ్ నెంబర్ 27 కాలువకు నీరు వదల లేదన్నారు. జూరాల ప్రాజెక్టు నాలుగు గేట్ల రోప్ తెగిపోయిందని ఇంతవరకు మరమ్మత్తులు మొదలు కాలేదు అన్నారు. జిల్లాలోఖరీఫ్ లో వరి వేరుశనగ ఆముదం కంది మొక్కజొన్న జొన్న పంటలు సాగు చేస్తారని విత్తనాలను ఎరువులను సిద్ధంగా ఉంచాలన్నారు. 35 శాతం మంది రైతులకు ఇంకా రుణమాఫీ చాలామందికి రైతు భరోసా నిధులు అందలేదన్నారు. రుణమాఫీ చేసి రైతు భరోసాన్నిధులు వేయాలన్నారు. పంటలకు పెట్టుబడి ముఖ్యమని బ్యాంకుల ద్వారా రుణాలు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కోరారు.రాష్ట్రంలో యూరియా కొరత ఉందని చెబుతున్నారని నిల్వలను సిద్ధం చేసుకోవాలన్నారు. నేతలు రమేష్, మోష, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## విద్యార్థినీలకు నాణ్యమైన భోజనం అందించాలి
## అడిషనల్ కలెక్టర్ అమరేందర్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థినిలకు నాణ్యమైన భోజనం అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అమరేందర్ సూచించారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా పరిసరాలను పరిశీలించారు, విద్యార్థులకు అందుతున్న వసతుల గురించి ఆరా తీశారు, అనంతరం విద్యార్థులతో మాట్లాడారు, విద్య ఏ విధంగా బోధిస్తున్నారు, మెను ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మంచి వాతావరణంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందించాలని అడిషనల్ కలెక్టర్ అమరేందర్ పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి సంపక్తి భోజనం చేశారు, వారి వెంట ప్రిన్సిపల్ కిరణ్ మై, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఎరువులను అందుబాటులో ఉంచాలి



**మల్దకల్ మేజర్ న్యూస్:** గద్వాల, మల్దకల్ మండ లాలకు సంబంధించిన గద్వాల వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయం నందు శుక్రవారం ఎరువుల వ్యాపారస్తులతో వాన కాలం దృష్టిలో పెట్టుకొని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా డిఏపి, యూరియా ఎంఓపి, కాంప్లెక్స్ ఎరువులను కావలసినంత అందుబాటులో ఉంచుకోవాలని అదేవిధంగా రైతులకు డిఏపి తో పాటు నానో డి ఏ పి, నానో యూరియా వాటి యొక్క ఫలితాల గురించి రైతులకు తెలియజేస్తూ ఎం ఆర్ పి రేట్ల పై అధిక ధరలకు విక్రయించి నట్లు అయితే వ్యవసాయ శాఖ చట్టపరమైన చర్యలు తీసుకొనబడును ఈపాస్ మిషన్ ద్వారా విక్రయించవలయునని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. విక్రయించిన తదుపరి రైతులకు రసీదును తప్పకుండా ఇవ్వవలె అనే దానిపై సమావేశమును ఏర్పాటు చేయడం జరిగింది. గద్వాల జిల్లాలో ప్రస్తుతం 1555 . 83 మెట్రిక్ టన్నుల యూరియా నిలువలు ఉన్నాయని ఇవి వర్షాకాలం పంటలకు సరిపోతుందని ఇట్టి నిలువలపై రైతులు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరము లేదని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా ఆగ్రో రైతు సేవ కేంద్రాలలో మరియు కోపరేటివ్ సొసైటీలలో తగినంత ఎరువుల నిల్వలు పెట్టుకునే దానిపై ఆదేశాలు జారీ చేయడం జరిగింది . సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియనాయక్ , వ్యవసాయ సంచా లకులు ఏ డి ఏ సంగీత లక్ష్మి మల్లకల్ వ్యవసాయ అధికారి రాజశేఖర్ , గద్వాల వ్యవసాయ అధికారి ప్రతాప్ కుమార్ ,మల్దకల్ , గద్వాల మండలం సంబంధించిన ఎరువుల వ్యాపారస్తులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర
## కార్యదర్శిగా కంచిమి గోపాల్



**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శిగా కంచిమి గోపాల్ నియామకం అయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మంత్రి నర్సింహ్మా ఆధ్వర్యంలో మండలం బుద్ధారం గ్రామానికి చెందిన కంచిమీ గోపాల్కు తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శిగా నియమించి నియామక పత్రం అందజేశారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాడం రాఘవేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాడం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల శ్యాంసుందర్, పట్టణ అధ్యక్షులు సాతర్ల శివకుమార్ పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని నిజాంబాద్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నారు. పాఠశాలకు ఒక్కడే ఉపాధ్యాయుడు ఉండడంతో విద్యార్థులకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి నూతన పాఠశాల భవనం మంజూరు తో పాటు ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని గ్రామస్తులు కోరుతున్నాను.

## మద్యం తాగి పట్టుబడితే కఠిన చర్యలు
## - గద్వాల ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు తెలిపారు. శుక్రవారం సాయంత్రం గద్వాల పట్టణంలోని కొత్త బస్టాండ్ పరిధిలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు వాహనాలను ఆపి బ్రీత్ లైజర్ తో తనిఖీ నిర్వహించి వాహనాల పత్రాలను పరిశీలించారు.రాంగ్ రూట్లో ప్రయాణాలు నేరమని, వాహనదారులు రాంగ్ రూట్లో దొరికితే కేసులు నమోదు చేస్తామన్నారు.వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలని,వాహనాలు నడిపేటప్పుడు జాగ్రతలు తీసుకోవాలన్నారు. అతి వేగంతో ప్రయాణిస్తే ప్రమాదాల బారిన పడితే కుటుంబ పరంగా,ఆర్థికపరంగా నష్టపోతారని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై వెంట ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ మేళా

### - మునిసిపల్ కమిషనర్ బి. నాగిరెడ్డి



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ మేళా మునిసిపల్ కమిషనర్ బి. నాగిరెడ్ రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ మేళా ఈనెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ బి. నాగిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ యందు దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఇట్టి రెవెన్యూ మేళాలో నూతన ఇంటి నెంబర్, ఇంటి పేరు మార్పిడి, పేరు సవరణ, టాక్స్ రివిజన్, తండ్రి / భర్త పేరు సరి చేయుటకు అవకాశం కల్పించినట్లు తెలిపారు రెవెన్యూ మేళాలో దరఖాస్తు చేసుకునేవారు ఈ క్రింద తెలిపిన జిరాక్స్ పత్రములను దరఖాస్తుకు జత చేసి వారి దరఖాస్తులను మునిసిపల్ కార్యాలయంలో సమర్పించవలెనని అన్నారు. 1. రిజిస్టర్ డాక్యుమెంట్, 2. ఆధార్ కార్డు జిరాక్స్, 3. బిల్డింగ్ పర్మిషన్ జిరాక్స్ కాపీ 4. నిర్మించిన గృహము యొక్క ఫోటో, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ యొక్క రెవిన్యూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి 7 రోజుల్లోపు వారు తెలిపిన సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

## ఇండ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణం పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇళ్లను త్వరగా అందజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రాథమిక వసతులైన నీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్లు, డ్రైనేజ్ వ్యవస్థ,సెప్టిక్ ట్యాంకులు, పరిసరాల శుభ్రత, సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి శ్రీనివాస రావు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. తిరుపతి రావు, పంచాయతీ రాజ్ ఈ.ఈ. దామోదర్ రావు, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలికల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను సందర్శించిన డీఈవో



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు గురుకులాల్లో అందించే వసతులు, ఉపాధ్యాయుల హాజరు, భోజన సౌకర్యం తదితర అంశాలను పరిశీలించి, విద్యార్థుల సమస్యలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని డిఇఓ రమేష్ కుమార్ నేరుగా విద్యార్థులతోనే ఆరా తీశారు. తరగతిగదిలో విద్యార్థుల సామర్థ్యాలను విద్యార్థులకు ఆంగ్ల, గణిత సబ్జెక్ట్ లో పని సూచనలు సలహాలను అందజేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని రోజు వారి మెనూ ప్రకారం అందజేయాలని సూచించారు. గురుకులంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని సంబంధిత అధికారులనుఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థుల ఉన్నత స్థితిలోకి రావాలని కోరారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష

**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నిర్వహించిన వాహన తనిఖీలలో వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో కల్వకుర్తి మండలం బేక్కర గ్రామానికి చెందిన ధార రామకృష్ణ అనే వ్యక్తి మద్యం సేవించి వాహన నడుతూ పట్టుబడినట్లు స్థానిక. ఎస్సై కురుమూర్తి .శుక్రవారం తెలిపారు. మద్యం తాగి వాహననుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి కల్వకుర్తి కోర్టులో హాజరు పరచడంతో కల్వకుర్తి జడ్జి మూడు రోజుల శిక్షతోపాటు రూ. 600. ఫైన్. విధించినట్లు. ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు.

# పూలే, గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

### - మెనూ కచ్చితంగా అమలు చేయాలి అధికారులకు కలెక్టర్ ఆదేశం



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని ( కోటకొం డకు సంబంధించిన) పీ.ఎం. శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు.విద్యార్థులకు మెనూ కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.ముందుగా కోటకొండ రెసిడెన్షియల్ పాఠశాలకు వెళ్లిన కలెక్టర్ ఆ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలతతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థినుల సంఖ్య, విద్యార్థినుల సంఖ్య కుఅనుగుణంగా మరుగుదొడ్లు, స్నానపు గదులు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల సంఖ్యకు సరి పడా తరగతి గదులు లేవని, అద్దె భవనం కావడంతో యజ మానిని అదనపు గదులను నిర్మించాలని కోరినట్లు ప్రిన్సిపల్ కలెక్టర్ కు తెలిపారు. అక్కడే ఉన్న భవన యజమానితో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థినిల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అదనపు గదులను నిర్మించాలని యజమానికి కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు వస్తాయని అంతలోపు మీరు అదనపు గదులను నిర్మించాలని యజమానికి చెప్పారు.పాఠశాలలోని పలు తరగతి గదులకు వెళ్లిన కలెక్టర్ విద్యార్థినులతో మాట్లాడారు. పదోతరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ గతేడాది సాధించినట్టు ఈ సారి కూడా వంద శాతం ఫలితాలు సాధించాలని సూచించారు. 600 లకు 600 మార్కులు ఎవరెవరు సాధిస్తారని విద్యార్థినులను ప్రశ్నించగా అందరం 600 మార్కులు తెచ్చుకుంటామని తెలపగా అందుకు తగ్గట్టు సాధన చేయాలని కలెక్టర్ తెలిపారు. తరగతి గదులను పరిశీలించిన తర్వాత అదనపు గదులను నిర్మించాలని మరోసారి భవన యాజమానికి కలెక్టర్ సూచించారు. పాఠశాలలోని వంట సామాగ్రి, బియ్యం బస్తాలను, వంటగదిని ఆమె పరిశీలించారు. మోను ను తప్పక పాటించాలని ఆదేశించారు.వారానికి ఎన్ని సార్లు నాన్ వెజ్ ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల/ కళాశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆ పాఠశాల ప్రిన్సిపల్ నాగ మణి మాలతో పాఠశాల/ కళాశాల లో చదువుకుంటున్న విద్యార్థినుల సంఖ్యా వివరాలను తెలుసుకున్నారు. ఇతర మౌలిక వసతి సదుపాయాలు ఏమేమి ఉన్నాయని ప్రశ్నించారు. సుమారు 650 మంది విద్యార్థినులు ఉన్నారని, చిన్న చిన్న సమస్యలు తప్పా మిగతా ఏమీ లేవని ప్రిన్సిపల్ తెలిపారు. ఇంటర్ తరగతి గదికి వెళ్లిన కలెక్టర్ ఎలా చదువుతున్నారని, మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థినులకు సూచించారు. డిజిటల్ తరగతి గదిని, పాఠశాల ఆవరణలోని కిచెన్ గార్డెన్ ను ఆమె పరిశీలించారు. పాఠశాల చుట్టూ ఉన్న ప్రహరీ ఎత్తు ఎక్కువ లేకపోవడం కొంత సమస్యగా మారుతోందని ఎత్తు పెంచి నిర్మింప చేస్తే సమస్య ఉండదని ప్రిన్సిపల్ కలెక్టర్ కు తెలిపారు. తర్వాత డైనింగ్ హాల్ కు వెళ్ళి మెస్ రికార్డులను, మెనూ చార్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. మోను ను క్రమం తప్పకుండా అమలు చేయాలని ఆదేశించారు.

# శ్రీ చైతన్య పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

### - నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాలను శుక్రవారం కల్వకుర్తి ఎంఈఓ శంకర్ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ఎజిఎం భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ షాజాద్‌అహ్మద్‌తో ఎంఈఓ మాట్లాడుతూ కల్వకుర్తి లోని 20 ప్రైవేటు పాఠశాలలు ఉన్నప్పటికీ ఎక్కువ ఫిర్యాదులు శ్రీ చైతన్య పాఠశాలపై వస్తున్నాయని ఎంఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, యాప్స్ పేరుతో అధిక డబ్బులు వసూలు చేయడంపై ఎంఈఓ ప్రశ్నించారు, విద్యార్థులకు అవసరం లేకున్నా యాప్స్ తీసుకుంటేనే బుక్స్ ఇస్తామని షరతులు పెట్టడంపై ఎంఈఓ యజమాన్యంను తీవ్రంగా హెచ్చరించారు, నోట్ బుక్స్ అమ్మడం ఏంటని మీరు బిజినెస్ చేస్తున్నారా చదువు చెబుతున్నారా అని ఎంఈఓ ప్రశ్నించారు, పట్నం ధరలు పల్లెటూర్‌లో పెట్టొద్దని ఎంఈఓ హెచ్చరించారు, ఇటీవల విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్,యాప్‌ల పేరుతో అధికంగా వసూలు చేసిన డబ్బులను తిరిగి ఇవ్వాలని ఎంఈఓ ఆదేశించారు, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, యాప్స్ పై సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు దిశ నిర్దేశం చేయాలని సూచిం చారు, ఫీజు నియంత్రణ చట్టం తప్పనిసరిగా పాటించాల న్నారు, గవర్నింగ్ బడి ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రులతో తీర్మానం చేశాకే ఫీజులు పెంచాలని సూచించారు, ఇష్టం వచ్చినట్లు ఫీజులు పెంచిన చర్యలు తప్పవని హెచ్చరించారు, అనంతరం శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ షాజద్ అహ్మద్ మాట్లాడుతూ బుక్స్ కు, యాప్స్ కు అదనంగా తీసుకున్న డబ్బులు తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు ఇస్తామని చెప్పారు, యాప్స్, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ పై త్వరలోనే విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేస్తామని ఎంఈఓ కు చెప్పారు, నిబంధనల ప్రకారమే పాఠశాలను నడుపుకుంటామని, పాఠశాలపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకుంటామని ఎంఈఓ కు చెప్పారు. మళ్లీ శ్రీ చైతన్య పాఠశాలపై ఎలాంటి ఫిర్యాదు వచ్చిన చర్యలు తప్పవని ఎంఈఓ శంకర్ నాయక్ హెచ్చరించారు.

## భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తాం : కలెక్టర్



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** భారత్ మాల రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయ పరంగా నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు జాతీయ రహదారి నిర్మాణానికి భూములు కోల్పోయిన అయిజ మండలంలోని బింగిదొడ్డి, జడదొడ్డి గ్రామాల రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశమై రైతుల నుంచి ప్రత్యక్షంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూములు కోల్పోయిన ప్రతి రైతుకూ న్యాయం చేసేం దుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నష్టపరిహారాన్ని పెంచే దిశగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో చర్చలు జరుపుతున్నామని, తగిన నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. రైతులు సర్వీస్ రోడ్ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు, కలెక్టర్ స్పందిస్తూ,సర్వీస్ రోడ్ అంశాన్ని మళ్లీ పరిశీలించి, అవసరమైతే మార్పులు చేసిసమస్యను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. రైతుల వల్లే ఈ ప్రాజెక్టు ఈ స్థాయికి చేరుకుందని,వారి సహకారం ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారం అందిస్తే, మిగిలిన పనులను వేగంగా పూర్తి చేయగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
గద్వాల జిల్లా :
గద్వాల రూరల్, అయిజ, రూరల్,
ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల,
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350